శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్త్రిక

కాకినాడ

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy.)

సంపుటము. ౩౮. { విరోధి. ఆశ్వయుజ-ఫాల్గునములు } సంచిక ౪-౬.

కాకినాడ

పరిషత్కార్యాలయమునఁ బ్రకటింపఁబడినది.

చందా, పోస్టువ్యయములతో సంవత్సరమునకు రు 3-0-0.

1949-50.

శ్రీ ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక.

విరోధి సంవత్సరము (1949–50)

విషయసూచిక.

కీ. శే. కళాప్రపూర్ణ జనమంచి శేషాద్రిశర్మగారు

వీరు సుప్రసిద్ధ కవివరులు. కావ్యతీర్థ, స్మృతితీర్థ, అభినవాంధ్ర వాల్మీకి బిరుదాంకితులు, శతాధిక గ్రంథకర్తలు. హాలాస్య మాహాత్మ్యము, లలితోపాఖ్యానము, బ్రహ్మపురాణము, బ్రహ్మాండపురాణము, రామావతారతత్త్వము, కృష్ణావతారతత్త్వము మున్నగు సద్గ్రంథముల నెన్నియో రచించి యాంధ్రభాషామతల్లి కలంకారములుగ గూర్చియున్నారు. కవిత్వమునందే గాక జ్యోతిశ్శాస్త్రము, యోగవేదాంతాది శాస్త్రముల వీరికి ప్రవేశము గలదు. ఆంధ్రవిశ్వకళాపరిషత్తు వీరికి కళాప్రపూర్ణ బిరుదము నొసంగి గౌరవించినది. వీరు ప్రథమమున గొంతకాలము అనకాపల్లిలోను, తరువాత కడపలో మునిసిపలు హైస్కూలునందును ప్రధానాంధ్రోపధ్యాయులుగ నుండి 1957 సంవత్సరమున విశ్రాంతి గైకొనిరి. వీరి పాండిత్య మపారము. వీరు ముక్త్యేశ్వర గ్రామమున జరిగిన యాంధ్రసాహిత్యపరిషద్వార్షికోత్సవమున కధ్యక్షులుగ నుండిరి. సరళస్వభావులు. 'శాంతరసమొలుకు బ్రహ్మతేజము'తో విరాజిల్లుచుండెడివారు. వీ రాధునిక యాంధ్రవాఙ్మయ నిర్మాతలలో నొకరనినచో నతిశయోక్తి కాజాలదు. వీరు వికృతి సంవత్సర అధికాషాఢ బహుళ పంచమి స్థిరవారమున బ్రహ్మైక్యము నొందిరి. వీరి యాత్మకు బరమేశ్వరుఁడు శాంతి నొసంగు గాత.

శ్రీయువగౌరినాఁబరఁగు చెల్వకుఁ జిత్తమువల్లవింప భ
ద్రాయితమూర్తియై హరిహరంబగు రూపముదాల్చి విష్ణురూ
పాయ నమశ్శివాయయని పల్కెడు భక్తజనంబు వైదిక
ధ్యాయితకిచ్చ మెచ్చు పరతత్త్వముఁ గొల్చెద నిష్టసిద్ధికిన్.

గ్రంథస్వీకారము.

శ్రీకాంచీఖండము :— శివశ్రీ ముల్లంపల్లి మల్లికార్జునారాధ్యుల పుత్రులును చిట్టిగూడూరు నారసింహసంస్కృతకళాశాలాధ్యాపకులునగు వీరేశ్వరశర్మగారిచే రచియింపఁబడిన ఎనిమిదాశ్వాసముల ప్రబంధము. మూలము స్కాందపురాణాంతర్గతమగు కాంచీమాహాత్మ్యము. దీని నిదివఱలో బ్రాచీనకవియగు దగ్గుపల్లి దుగ్గనయు, నధునాతనులలో కొప్పరపు సుబ్బరాయకవియు నాంధ్రీకరించిరి. శ్రీవీరేశ్వరకవి మూలగ్రంథానుసారముగ రచింపక యందలి కథలకు నవ్యత నాపాదింప యత్నించినటులఁ బీఠికయందుఁ దెలుపఁబడినది. దారుకావనవిహారము, దక్షయజ్ఞము, పార్వతీపరిణయము మున్నగు కథలతోఁగూడి ప్రాచీనకవుల దలపించు ప్రౌఢకవిత్వధోరణి నీగ్రంథము రచింపఁబడినది. శ్లేషయమకానుప్రాసములనిన గవికిష్టము. సాధీయస్సమిధగ్ని... అనిదంపూర్వవచఃప్రభావము, మధ్యేమాలిదంద్రాంకురలుం బొత్తలగు ప్రౌఢకవిప్రయోగములుంగలవు. ఒక్కొకచో వీరికవిత్వము సుగ్రాహ్యమైయుండును. ఒక్కొకచో దీర్ఘసమాస కఠినపదోపశోభితము.

శా. సంధ్యారంభకఠోర పశ్చిమదిశాశాగ్రస్తహాకాలసం
బంధుగ్రోగ్రకృపాణరేఖలయి కప్పట్టెన్ శిరశ్చంద్రికల్
వింధ్యప్రాంశుఫణీంద్ర భీమఫణావిర్భూతహాలాశ్చటా
వంధ్యప్రక్రియమై తమస్సుగవిసె న్వారిన్మహాఘోరమై.

ఈగ్రంథము కవిసార్వభౌములగు శ్రీ చెళ్లపిళ్లవారిచే బ్రశంస నందినది.

మ. పదపద్మమ్ముల్ భవదంగతుల్ శివనమశ్శబ్దార్థముల్గూడ దే
వ భవత్పాదములందనిత్యము యువప్రాణమ్ముగా మోహమో
హభవా! నీకు నిరంకుశోన్మదమనోవ్యాపారమత్తేభముల్
శుభవస్త్రార్థములీని గైకొనుము మెచ్చుంజూపు సర్వేశ్వరా.

గీ. చెలగి మీపాదపద్మముల్ చేరు కోటి
కోటగీతులు చిత్తాబ్జతృప్తినిడవె.

ఇట్టివాని యందలి ధ్వని సహృదయైకవేద్యము.

పీఠికయందు కవి

కం. కేవలమొక యనువాదమె
కావలదీ తెనుఁగుసేఁత నానేర్చినటుల్
భావరసోచితపద్ధతి
గావించెద మొదలికవుల గమనమరయుచున్.

అని వ్రాసినది గ్రంథరచనాపద్ధతిని వివరించుచున్నది. సంస్కృతాంధ్రభాషావైదుష్యముచే నలరారు నీగ్రంథము నామూలాగ్రముగ జదివి భాషాకోవిదులానందింతురు గాక.

(౨) శ్రీశంకరారాధ్య చరిత్రము. ఇదియు పైగ్రంథరచయితలగు ఏకేశ్వరశర్మగారిచేతనే రచింపఁబడినది. ఇతివృత్తమాధునికము. పెక్కుధర్మకార్యములొనర్చి శివభక్తిబోధక గ్రంథముల ముద్రింపించి, పట్టాలశివపూజయొనర్చుచు నేకశిలానగరమున దమపేర సత్రమును నెలకొల్పి కృతకృత్యులగు శ్రీ ముదిగొండ శంకరారాధ్యుల వారి జీవితచరిత్ర మిందభివర్ణింపఁబడినది. ప్రాస్తావికముగ నోరుగంటి యందలి ప్రాచీనశిల్పవైభవము వర్ణితము. కవిత కాంచీఖండము నందువలెగాక సులభమై తేటతెల్లముగనున్నది.

మచ్చునకై రెండు పద్యములు.

శా. దీపమ్మొండక పెక్కుదిద్దికొనుమీ దేహమ్ము గేహమ్ము నీ
వాపైనిన్ దురపిల్లుటల్ వృథలు నిర్మాకాంబు నీతుక్రియల్
'పాపీ జీవతి శాశ్వతం వసుకృతీ వర్ధస్వవు క్యైర్మహో
దీపాకార' యటన్నఁబ్రాజ్ఞుల బుద్ధివిన్నల్పనేయుండగున్.

శా. ఆకాశంబునఁ జుక్కలుంబలె ననంఖ్యాకముల్ విభిన్నాకృతుల్
లోకాల్ భిన్నరుచుల్ మిథస్థితిధురాగోలుర్ స్వయంవ్యక్తులున్
గాకేమున్నది యెంచిచూడ విపులాకాశమ్మునన్ భేదమే
రాకానాథుఁడొ లోకబాంధవుఁడొ విభ్రాజిల్లఁగా కొక్కడన్.

పైరెండు గ్రంథములును వరంగల్ విశ్వేశ్వరదేవాలయ ధర్మకర్తలును బహుధర్మకార్యధురీణులునగు శ్రీ ఆకారపు నరసింగగుప్తగారి యౌదార్యముచే ముద్రణభాగ్యమును గాంచినవి.

(౩) శ్రీ నరసింహవిలాసము (చంచులక్ష్మి)— అభినవగౌరవ బిరుదాంకితులును గుత్తి వాస్తవ్యులునగు శ్రీ గార్లదిన్నె సుబ్బరాయకవిచే రచింపఁబడినది. గరుడాచలనాటకమను ప్రాచీనయక్షగానమున జేరినమగు గాథయే యిందుఁగొలది మార్పులతో బ్రబంధరూపము నందినది. గ్రంథకర్త యిదివఱకో అనసూయాపరిహాసము, రామకుమారాభ్యుదయమను నాటకములను ఉత్తరహరిశ్చంద్రీయమను ద్విపదకావ్యమును రచించియున్నారు. ఆద్విపదకావ్యరచనమునసే యభినవగౌరవ బిరుదాంకితులైరి. వీరి కవిత్వము ప్రాచీనమార్గమననుసరించుచు బ్రబంధవర్ణనాదులతోఁగూడి సులభశైలి నలరారుచున్నది. మచ్చునకొక పద్యము—

చ. పదపడియాఖడంతి ముఖపంకరుహంబు వికాసభావమై
పొదలఁగఁ గన్నకల్వలకుఁ బూర్ణశశినోహరఫాలభవ్యమున్
గదురఁగ డెందమందు నధికమ్ముగఁ గోరికలొందుమైని నొం
డొదవఁగ నాత్మవల్లభుని మోహముచారువిలాసయుక్తయై

శ్రీ శేషాద్రిశర్మ గారవిఁటుల ఖండలి యుపవృత్తము బరమపావనమై భగవల్లీలావర్ణనవిరాజితమగుటచే బ్రశంసార్హము. గ్రంథకర్తలును ధన్యులు. వెల రు 1-0-0 మాత్రమే.

4. ఔషధరోగములు
5. వైద్యనిఘంటువు
6. రోగదర్పణ విషయము
7. ధనుర్విద్యావిలాసము
8. ఖడ్గలక్షణ శిరోమణి.

మదరాసు దొరతనమువారు 1948 సంవత్సరము మే నెలలో శాస్త్రగ్రంథముల గొన్నిటిని ప్రకటింప నిశ్చయించి యందులకొక సంఘము నేర్పఱచియున్నారు. ఆసంఘము మదరాసు ప్రాచ్యలిఖిత భాండాగారమునందును తంజావూరు సరస్వతీమహాలు లైబ్రరీయందు నుగల కొన్ని గ్రంథముల ప్రకటింప నిర్ణయము మొనర్చినది. వారి నిర్ణయానుసారము మదరాసు ప్రాచ్యలిఖిత భాండాగారము నందలి వైద్య మందిరిక గ్రంథముల ప్రకటించియున్నారు. వీనిలో మొదటి రెండును వైద్యగ్రంథములు గ్రంథకర్తలపేర్లు తెలియవచ్చుటలేదు. ముక్త్యాల గ్రామమున నార్షరసాయనశాలయందలి సుప్రసిద్ధ వైద్యులగు శ్రీ వేటూరి శంకరశాస్త్రిగారిచేఁ బరిష్కరింపఁబడినవి. వైద్యపారిభాషిక పదములనుగూర్చి శ్లోకరూపమగు నిఘంటువులు పెక్కులుగలవు కాని యాంధ్రమున వాని పర్యాయపదములను దెలుపు గ్రంథములంతగాలేవు నిఘంటువుల సరియగు పర్యాయపదములులేక నొకవిధమగు మూలిక వృక్షవిశేషము మొదలగు నర్థము లీయఁజాలకుంట యందఱకు దెలిసినవిషయము. ఇటీవల వృక్షశాస్త్రజ్ఞుల సహాయమున వృక్షశాస్త్రపర్యాయపదములను దెలిసికొనుచున్నారు. ఆంధ్రదేశమున బ్రచారములోనున్న తేటతెనుఁగు పర్యాయపదముల నీ నిఘంటువు దెలుపుచున్నది. అందువలననిది వైద్యులకేగాక యితరులకుగూడ నుపయోగకరముగ నుండుననుట నిస్సంశయము. ప్రచారమందున్న యితర నిఘంటువుల సహాయమున దీని బరిష్కరించితిమని శ్రీ శాస్త్రిగారు వ్రాసియున్నారు. వెల రు 2-12-0.

ఔషధయోగములు — ఇట్టి గ్రంథము లాంధ్రలోకమున నెక్కువగా గలవు. వాటిలోని ముఖ్యమగు నౌషధములను దేశీయవైద్యులు వాడుచున్నారు. ఇదియు శ్రీ శంకరశాస్త్రిగారిచే బరిష్కృతము. వారు టీకయందు దెలిపినరీతిని వైద్యులుగాని సామాన్యజనులుగాని వానిని వాడుట మంచిదికాదు. తగినరీతిని వాని గుణావగుణములను విమర్శించి గైకొనవలసియున్నది. ఈగ్రంథమున నాయాయోగములకు మూలశ్లోకము లీయఁబడియున్నవి. తెనుఁగు వివరణము వ్యావహారిక భాషలోనున్నది. వెల రు 8-12-0.

యోగదర్శన విషయము — ఇది యసమగ్రము — ప్రథమస్కంధమును, ద్వితీయస్కంధమున మొదటి శ్లోకములును లోపించినవి. చతుర్థస్కంధ మసంపూర్ణము. మూడవస్కంధము విమర్శస్కంధమనియు, నాల్గవది విభూతిస్కంధమనియు దెలియుచున్నది. గ్రంథకర్తపేరు తెలియదు. దొరకిన గ్రంథభాగము శ్రీ వేదము లక్ష్మీనారాయణశాస్త్రిగారిచే బరిష్కరింపఁబడినది. భావవ్యావహారికము — రెండుస్కంధములగల విషయములను సంగ్రహముగ టీకయందు బరిష్కర్తలు దెలిపియున్నారు. ప్రకటింపఁబడిన భాగము స్వల్పమగుటచేతను, మాత్రప్రాయమగు నిర్వచనముచేతను గ్రంథోపయోగము విమర్శనీయము. వెల రు 1-2-0.

ధనుర్విద్యావిలాసము — ఆంధ్రదేశమును బరిపాలించిన రాజులందఱును ధనుర్విద్యను బోషించియుండిరి. ధనుర్విద్యనుగూర్చిన సంస్కృతగ్రంథములు పెక్కులుగలవు. అగ్నిపురాణము, అభిలషితార్థచింతామణి, శివతత్త్వరత్నాకరము మొదలగు గ్రంథముల గొన్నిభాగములు యుద్ధతంత్ర వివరణముతోఁ గూడియున్నవి. ఆంధ్రమున నీగ్రంథముగాక పాకలపాటి రాజగోపాలరాజ ప్రణీతమగు ధనుశ్శాస్త్రము గలదు. ఈగ్రంథము మైత్రేయసగోత్రుండు నృసింహగురుపుత్రుండు నైన కృష్ణమాచార్యునిచే రచింపఁబడినది. గ్రంథకర్త శకుంతలాపరిణయమను పద్యప్రబంధమునుగూడ రచించియున్నాఁడు. ధనుర్విద్యా

విలాసగ్రంథ రచనాప్రేరకులగు శ్రీ తిరుపతిరాయప్రభుని కాలము క్రీ. శ. 1775 ప్రాంతమని నిర్ణయింపఁబడినది. ధనుర్విద్యను గూర్చిన పెక్కువిషయములు శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారిచే విపులమగు పీఠికయందు వివరింపఁబడినవి. కృతిప్రేరకులగు పద్మనాయకవంశీయుల చరిత్రమును గలదు. ఇది మూఁడాశ్వాసముల పద్యగ్రంథము. ధనుర్నిర్మాణము మొదలు దివ్యాస్త్రమంత్రతంత్రప్రయోగమువరకు గల విషయములు వివరింపఁబడినవి. శ్రీ తంజారాజావారు ప్రకటించిన ధనుర్విద్యావిలాస మింతకంటె విపులమైనదని శ్రీ శాస్త్రిగారు వ్రాసియున్నారు. అదియు గొన్ని భాండాగారములందుదక్క లభించుటలేదు. ఈగ్రంథముతో దానినిగూడ మదరాసు ప్రాచ్యలిఖితగ్రంథాలయమువారు ప్రకటించినచో బాగుగనుండును. నేటియుద్ధతంత్రమున ధనుర్విద్యకు ప్రసక్తిలేకున్నను ప్రాచీనుల ధనుర్విద్యాకౌశలము, శ్రద్ధయు నిట్టి గ్రంథమువలన మనకు విదితమగును. వెల రు 4-14-0.

5. ఖడ్గలక్షణశిరోమణి— ఇదియు పైగ్రంథమువంటిదే. ప్రాచ్యలిఖితభాండాగారమున నాంధ్రశాఖాధ్యక్షులగు శ్రీ నిడుదవోలు వెంకటరావుగారిచే ప్రకటింపఁబడినది. గ్రంథకర్త నవనామ్య - కులగోత్రములు తెలియవు. తంజావూరు రాయరఘునాథరాయలు, విజయరఘునాథరాయల యాజ్ఞచే నీగ్రంథమును రచించితినని గ్రంథకర్త తెలిపికొనియుండుటచే బదునేడవ శతాబ్దము చివరివాఁడు. గ్రంథమునకుగల యాంగ్లాంధ్ర పీఠికలయందు దక్షిణదేశ సామ్రాజ్యమును గూర్చియు, గ్రంథమునుగూర్చియు పెక్కువిషయములుగలవు. ద్వాత్రింశదాయుధములలో ముఖ్యమగునది ఖడ్గముగావున నద్దాని గుణాగుణంబుల వివరింతునని కవి దెలిపియున్నాఁడు. పారశీకాదియావద్భాషాపదములు పెక్కులు గ్రంథమునఁగలవు. మదరాసు దొరతనమువారును ప్రాచ్యలిఖితగ్రంథభాండాగారాధికారులును మిగిలిన గ్రంథముల ప్రకటించి యాంధ్రలోకమున కుపకారము నొనర్తురుగాక యని యాశించుచున్నాము.

శ్రీ

నీతిశాస్త్రముక్తావళి

బద్దెనృపాలప్రణీతము

సీ॥ రాజనీతియు [1]నసద్రాజ లక్షణమును
మంత్రిమార్గంబు [2]దుర్మంత్రివిధము
నధికారవిధియుఁ గార్యవిచారము నుపాయ
గతియును రాజ్యరక్షాక్రమంబు
నిలనరాజకవృత్తి[3] హితసేవకస్థితి
దుస్సేవక[4]క్రియ దుష్టరాజ
సేవాఫలము[5] దానశీలతా[6] మహిమ వి
వేక సంగతియును లోకనీతి

పద్ధతులుచేసిభువి[7] నీతిప్రజ్ఞ వెలయ
బద్దెనీతియుఁ గోమటిపడుచు నోళ్ళ
కతన దబ్బఱ పాఠంబుగదియఁ గవులు
తప్పులెడలింప నెంతయునొప్పు భువిని. ౧

---

1 అసద్రాజలక్షణమును (క) 2 మార్గమును. క. ప్రతి.
3 యిలయరాజకవృత్తి (క) 4 సేవన (క)
5 బలము (క) 6 దానబలతా (క)
7 క. ప్రతి... కవిబ్రహ్మ వ్రాయ
నలరిబద్దెనీతి పామరులనోళ్ళ
దవిలి దబ్బరపాఠమై...ల...
తప్పులెడలించి సత్కవు లొప్పుననగ.

చ॥ పరువడి[1] నాంధ్రభాషఁగల బద్దెననీతియు సంస్కృతంబుతోఁ
బరఁగ బ్రతాపరుద్ర నరపాలునిచే రచియింపఁబడ్డయా
నరవరు నీతిసారము వినంజదువం గడుమంచిదంచుఁ జె
చ్చెరఁ గవి నీతిపద్ధతులుచేసె వినోదము బాలబోధకన్.

క॥ శ్రీవిభుఁడ గర్వితారి
క్ష్మావరదళనోపలబ్ధ జయలక్ష్మీ సం
భావితుఁడ సుమతిశతకముఁ
గావించిన ప్రోడఁ గావ్యకమలాసనుఁడన్. ౧

క॥ రాజవరమకుట మణిగణ
పూజితపదయుగుఁడ హేమ[4]భూభృద్ధైర్య
భ్రాజితుఁడ బద్దెనాఖ్యుఁడ[5]
రాజోచిత నీతులొప్ప[6] రచియింతుఁ దగన్. ౨

---

1 (గ). పరువడి యాంధ్రభాషగన బద్దెనకావ్యము సంస్కృతంబునై
పరఁగ ప్రతాపరుద్ర నరపాలుఁడు సేయఁగ బంచెవద్ది యా
నరవరు నీతిసారము వినంజదువన్ దగినవిధంబుచె
చ్చెరఁగవి బ్రహ్మపద్ధతులునన జగంబున బాలబోధకన్

2 పైపద్యములు బద్దెనకృతులు గావు.

3 ఇది (గ) (చ) ప్రతులలేదు. చిత్రాడప్రతిలో మొదటి యధికారము ముద్రిం
పఁబడలేదు. ఒక వేళనందుండిన నుండవచ్చును.

4 పదయుగళ మేరుభూభృ...(గ)

5 బద్దనాఖ్యుఁడ (గ) (చ).

6 నీతులెల్ల (గ). నీతులెలమి (ప).

క. న్యాయము ప్రజ పెన్నువకు ను
పాయము[1], ప్రజకల్మి సిరికుపాయం బగుటన్
న్యాయమె భండారము నర
నాయకులకు నంద్రు కీర్తినారాయణుఁడా-

క. ప్రజఁ దల్లి పెంచు తెఱఁగున[2]
బ్రజలన్ బతిపెంచఁ బెరిగి పదపడితల్లిన్
ప్రజ ప్రోపు సందియము, పతిఁ
బ్రజప్రోపది నిక్కువంబు బద్దెనరేంద్రా. ౪

క. ధాత్రీకుటుంబకత్వజ
గత్త్రాణనిసర్గమతులు గావున శుద్ధ
క్షత్రియులుండఁగ నొరుల న
పాత్రుల నమ్ముదురె బుధులు బద్దెనరేంద్రా. ౫

క. పత్నిధరిత్రియు[4] పురుషులె
రత్నము లెప్పుడుఁ[5] బురంధ్రిరత్నములు శిరో[6]
రత్నములు నవని[7]పతులకుఁ
బత్నులె రత్నములె దలఁప బద్దెనరేంద్రా. ౬

---

1 బ్రాయము (క).

2 ప్రజతల్లి బెనుచు తెఱగున (క) ప్రజఁదల్లి పెంచువిధమున (చ)

3 బతిపెంచునదియె (చ) బెనుపవలయు (క) ప్రజఁబతిపెంచునది పెరిగి (ప) (వ)

4 (క) ధరిత్రియె

5 (చ) లెపుడును

6 (క) శిలారత్నములు

7 (చ) అవనీపతులకు

క. స్ఫురిత రుచిరత్నచామీ
కరరచనలు కారణములు[1]గా నొప్పునపున్
బరివారమె[2]మై లక్ష్మియ
నరపతులకునండ్రు[3] కీర్తినారాయణుఁడా. ౭

క. మేదిని కనురాగము సం
పాదించి కృతార్థుఁడైన పతికిని విషయా
స్వాద[4]న భూషణమగు నప
వాదము పెఱపతి కుదార వైరోచనుఁడా. ౮

క. దుష్టజన నిగ్రహంబును
శిష్టప్రతిపాలనంబుఁ జేసిన[5] పతికిన్
దృష్టముగానగు సుగతి[6]య
దృష్టము[7]గావింప నొండు దీక్షితులేలా.[8] ౯

క. భూపగుణ మలిగి చెఱుపఁగ
నోపుట, కరుణించి మనుపనోపుట. జడుఁడై
కోపప్రసాదగుణములు
చూపని[9]పతి పతియె నన్నచోడనరేంద్రా. ౧౦

---

1 విలసితభూషణములు (గ)
వీజనభారణములు (చ)

2 పరివారమ (గ)
పరివారము మెయిలక్ష్మియ (చ)

3 నరపతులకుఁదోడవు (చ)

4 స్వాదము (గ)

5 సేసిన (గ)

6 గనవగుమగతి (గ)
గానఁగఁబడదా (చ)

7 సాధింపనొండు దీక్షలుగలవే (గ)
,, దీక్షలవేలా (చ)

8 ఈపద్యము (గ) ప్రతిలోసంకీర్ణపద్ధతి యందుఁగలదు.

9 చూపని (క)

క. తలవర్గము[1] సామంతుల
బలమున కగ్గలముగల[2] నృపాలున కొప్పున్
బలిమి, పెరనృపతి[3] కాజ్ఞా
బలసంపద[4] యెంతదవ్వు బడ్డెన రేంద్రా. ౧౧

క. స్వాయత్తుఁ డుత్తముండు ప
రాయత్తుం డైన భూతలాధిపుకంటెన్[5]
స్వాయత్తుకంటె[6] మేలు భ
యాయత్తుండంద్రు దశదిశాభరణాంకా. ౧౨

క. అనుజులు తనుజులు గురుజను
లనుఁగులు బంధులు ప్రధానులకు[7] సిరిపాత్రీఁ
జనుఁగాని యాజ్ఞ పాత్రీ[8]ఁ
జన దధిపతికి[9] న్న రేంద్రచతురాననుఁడా. ౧౩

2 దుష్టరాజ పద్ధతి

చ. అలుక ప్రతాపమీఁగియలవాలము[10] బుద్ధి, పరాపవాదముల్
పలుమట ప్రొద్దుపోక, ప్రజబాధదలంపమి పేర్మి. ప్రల్లదం
బలవు, వికార మొప్పు[11] వినయంబుమహత్త్వము, చేటు[12] బొంకువా
క్ఫలము,[13] జఘన్యులైన నరపాలురకుం బరపక్షభైరవా. ౧౪

---

1 బలవర్గము (క) (చ) 2 గన (చ) 3 పెరకుమతి (గ) (స)
4 సంపదకెంతదవ్వు (క)(స) 5 భూతలాధీశునకున్ (గ) (చ)
6 కన్న (చె) 7 ప్రధానులని (క)(చ) 8 యాజ్ఞపాత్తున (క)
9 పతికినిన రేంద్ర (గ) ఈపద్యము (గ) ప్రతిలో మంత్రిపద్ధతియందుఁ గలదు. పతికిన్ వివేక (చ) (స)
10 అరవాలము (గ) (ప) 11 మొక్క (గ) 12 చెయ్యిబొంకు (గ)
13 వాగ్బలము (క). ఈపద్యము (చ) ప్రతిలో లేదు.

క. పరదోషకథ వినోదము[1]
పరపీడోత్పాదనంబు బలిమిఁ బరస్త్రీ[2]
హరణము సుఖముగ మనుపతి
పరమోత్పాతంబు ప్రజకు బద్దెనరేంద్రా. ౧౫

క. దోషములేకయ యలిగెడు
రోషాయత్తునకు నెవ్వరును వెఱతురు ని
ర్దోషక్రోధికిఁ బాముని
కీషద్భేదంబు[3] గలదె యేమిటనైనన్[4]. ౧౬

3 మంత్రి పద్ధతి

క. ఆప్తు నవివేకి నొల్లర
నాప్తుని విద్వాంసు నొల్లరార్యులు మంత్రి
వ్యాప్తికి మంత్రి వివేకియు
నాప్తుడుఁగావలయు దశదిశాభరణాంకా. ౧౭

క. పదను దొరఁకొనుడుఁ జెచ్చెర
వదలక వెదవెట్టు హాలికవర్గము రీతిన్[5]
అదను[6] దొరకొనుడు కార్యము
వదలక తా నిర్వహింప[7]వలయున్ బతికిన్.[8] ౧౮

---

1 కథామోదము (చ)
2 బలిమిఁబరస్త్రీ (చ)
3 కీషద్వేషంబుగలదె (చ)
కీషద్వైషమ్యమున్నె (చ)
4 యేమిటనెన్నన్.
5 కరణిం (చ) వలెనే (గ)
,, (స)
6 హదను (క) పదను (స)
7 పదను దొరకొనుడుఁ జెచ్చెర హదను దొరకనెడ (స)
వదలక కార్యంబుఁదీర్పవలయున్ బతికిన్ (చ) (స)
8 (గ) ప్రతిలో నీపద్యము కార్యపద్ధతియందున్నది.

చ. వెడమతియై యుదారగుణ వీరగుణంబులు బీజమాత్రమే
గృషినను మూగి పోటుఁగరవందగు,[1] దానగుణంబు లోభికిన్,
బొడువఁగనోడు భీతునకుఁ బోటును నేర్పడఁ[2] జెప్పుచుండగా
దొడరిన మంత్రితానె పగతుండగు నన్నగంధవారణా[4] ౧౯

4 దుర్మంత్రి పద్ధతి

క. మానుగ భోరచి[5] నుపశమ
హీనుం జెలిచేసి మంత్రమెఱిఁగించుట య
జ్ఞానము పతి గరదునకును[6]
బానస మిచ్చినవిధంబు బద్దెనరేంద్రా. ౨౦

క. రోసి[7] తనవలన డెందము
గాసిల్లినవానిఁ జెట్టఁగావగవక[8] తా
నాసన్నవర్తిఁ జేయుట
దోసము[9] పతికంద్రు నయవిదులు[10] బద్దెనృపా. ౨౧

---

1 నీగిపాటుగఅపందగు (క)
నీగిపోటుఁ గఅపందగు (చ)
2 బుట్టగ చెప్పుడు (గ)   3 తాన (చ)
బుద్ధిగ చెప్పుడు (చ)
భోటుగుణంబులు (ప)
4 (గ) ప్రతిలో నిది దుష్టరాజపద్ధతిలో నున్నది
5 మానుగ భూపతి యుపశమ (చ)
6 పతితునకును (చ).
జ్ఞానంబది గరదునకును (ప)
7 రోసి (గ) (చ)   8 బట్టఁగావగవక (క)   9 మోసము (చ)
చెట్టఁగా వగవక (ప)
10 సిద్ధముగ బద్దినృపా (చ)

క. స్థిరమతి నేకస్థితిజను[1]
పురుషుని నమ్మినది పెక్కు బుద్ధులమై నూ
సర వెల్లి పొడలుచూపెడి
నరుపొరువునఁబోక యేల నయతత్త్వనిధీ.[2]

క. ఆప్తులెఱింగిన నొప్పుల
యొప్పులెఱుంగుదురు, తత్తదాప్తశ్రవణ
ప్రాప్తమగుచుండుఁ గావున
నాప్తపరంపరను మంత్రమవియున్[3] బతికిన్. ౧౩

5 అధికార పద్ధతి

క. తన కెన్నఁడుండియును[4] ద
క్కని భృత్యులఁ బెనుపమనుపఁగా జనదు[5] ప్రయో
జనమునకుఁ దగిన వెలయి[6]
చ్చునది నరేశ్వరుఁడు నన్నెచోడ నరేంద్రా. ౧౪

---

1 స్థిరమతియనఁగా భువిజను (చ)

2 నరుపారు గేమిటికిఁ గీర్తినారాయణుఁడా. (చ) – ఈ ప్రతిలో 'నరుపారు వేమిటి' యను పాఠమునుఁ జూపఁబడియున్నది.
నరు తెరువున నేలపోక (ప)

3 నాప్తపరంపరలమంత్రి మపనింబతికిన్. (క)

4 తనకెక్కడనుండియు (చ)
తనకెక్కటినుండియు (,,)

5 మనిపి చెరుపఁగావలదు (చ) బెరుగమనుపఁగాఁజనదు (ప)

6 దగిన మేలిచ్చునది (చ). ఈపద్యము (గ) ప్రతిలో గన్పడదు.

క. సకల వ్యసనికిఁ బట్టము
గను మంత్రికి నిష్టభృత్యునకు సజ్జను నా
జ్ఞకుఁ బోటుగాని కర్తా
ధికార మియ్యఁజన దధిపతికి బద్దెనృపా. 25

క. క్షితి జనులకుఁ బరిజనులకు
సతతము ప్రెగ్గడను[2] జూపఁ జనదు ధరిత్రీ
పతి ప్రెగ్గడయై ప్రెగ్గడఁ
బ్రతిహస్తునిఁ జేయవలయు బద్దెనరేంద్రా. 26

క. జనపతి తన ప్రజభారము
తనముఖమున నడిపికొనక తక్కినఁ బాలియున్
జెనుపిచ్చు వారితోడన
చనువార ప్రజల్[3] నరేంద్ర చతురాననుఁడా. 27

---

1. కర్తాధిక మిచ్చుట చనదు నయగతిన్ బద్దెనృపా. (క).
2. ప్రెగ్గడ... బద్దినరేంద్రా. (చ).
3. తిని చెరుకు రతని యిల్లును (పాఠ్యము)
జనుఁ జారుడను బ్రజనరేంద్ర చతురాననుఁడా. (చ) (గ)
తిని చెరుకు రతని యనునీతిం
జనుఁ జారుడం...... నరేంద్ర చతురాననుఁడా (గ)

6. నియోగ పద్ధతి.

క. తాను దనకుఁ బెద్దమనిచిన
మానిసిఁ బతి తగినయెడల మన్నింపవలె[1] యా
జ్ఞానము తన మనువు గల
స్థానము వలె నందు[2] కీర్తి సాధారణముండా. 28

క. మనువు కొలఁదైన[3] జీతము
దనియఁగ నిచ్చునది యెంత దయగల్గిన నే
రనివాని సేవితమునకుఁ
జానువుట దుర్లభము సన్మచోడ నరేంద్రా. 29

7. కార్యవిచార పద్ధతి.

క. ఇది దేశం బిది కాలం
బిది యాయం బిది వ్యయంబు[5] నిదియనుపూర్వం
బిదశక్తి[4] యను విచారము
వదలమి మతి వతి యుదారవై యోచనుండా. 30

---

1. మానిసి పతిఁ దగినయెడల మన్నింపవలెన్ (క)
2. స్థానంబగు మీఁద కీర్తిసాధారణముండా (గ)
3. గొలఁదైన (గ) గొలఁదైన (చ) (ట)
4. ఇది సంపద సాశక్తి (గ) (చ).
5. వ్యయంబు (క)

క. పరకళత్రియము నిజకళత్రముఁ
బరికింపకఁ దొడరుచెల్లఁ భంగము వకుఁ బ
ట్టారులను తన్ను నెరుంగుట[1]
పరము జ్ఞానంబు పతికి[2] బద్ధవ రేంద్రా. 81

క. పతి యిమ్మకాని భృత్య
ప్రతతికిఁ దనయిమ్ము చనదు తరువని కార్య
స్థితి యిమ్మకాని భూతల
పతికిం దనయిమ్ము చనదు బద్ధనరేంద్రా. 82

క. ఆద్యావస్థన పరులన్[4]
భేద్యుల జేయునది తదవుసియుటయు నభ
చ్ఛేద్యము కుదిరి కుశార
చ్ఛేద్యంబగు నండ్రు రాజసిద్ధాంతవిదుల్. 83

క. పక్రిలఁ[5] పతి యనోన్యపా
యక్రియలం జక్కఁజేయునది[6] దానను ని
ర్వక్రంబు గాదు[7] కుది తహా
వక్రియ యుద్ధంబు క్రిమారాయణుఁడా 84

---

1. బ, ట్టారులందుఁ తన్ను నెఱుఁగుట (క)
బట్టారులం దన్ను నెఱుంగుట (చ)
2. దలఁప (క)
3. యిమ్మ (చ) యిమ్మ (గ)
4. ఆద్యావస్థన పరులను (గ)
ఆద్యావస్థను రిపులను (చ)
„ నృపతులు భేద్యులఁ జేయుచునది... నీతి సిద్ధాంతవిదుల్ (చ)
5. పక్రిని (చ)
6. యనోన్యపాయ క్రియలనే చక్కఁజేయునది. (గ)
7. కాని కుడు తహానక్రియ తథ్యంబు (చ).

క. సాధింపఁగఁదగఁడి కతఁడు[1]
సాధించిన బలిమిం[2] బృథ్వి, నిజక్షితిజనులన్
బాధించు కంటకులఁ బతి
శోధింపని[3] వాఁడు వస్నుచోడన కేందా౯. 85

8. ఉపాయపద్ధతి.

ఉ. వారని యుల్లసంజేసి బలవంతుఁడు శైలని[4] నిగ్రహించినన్
మారకుమారు గొట్టెండె, వినతుండయివానిన చొచ్చు[5] టొండెఁగా
కీరవ కొం?కొల్వతివిహీనత సేసుఁగుతోడఁ దాకినన్
బోరుట[6]; నీతిమార్గమిది భూసుతరాజకునోజభూభుజా. 86

ఉ. చాలనికృష్ణుతోఁ దొడరి సఖ్యముసేయుట నూన[7] విగ్రహున్
దూలుదు కట్టుగాకథముతోడ[8] విరోధము గన్నసుం[9] బురుల్
మాలునె కాన[10] బుద్ధిగల మానిసికిన్ దనతూలిగాని దు
శ్శీలు నవజ్ఞసేసి[11] చెలిసేయుదగుం[12] బరవద్భైరవా. 87

---

1. సాధించి కతిని... సాధించని (గ)
2. బలిమి (చ)
3. బరిశోధింపని వాఁడు (చ)
4 కడవం బలవంతుడు (క) (గ)
5. వానిని గొల్చుటొండె (గ)
6. రోసుగుతోడ దోషులం బోరగు (గ)
,, లాఘవం బోరగు చెన్నుచందమని బుద్ధిరు రాజ... (క)
7. గొల్చుతి నూన మిగ్రహున్ (క)
8. కట్టుగా కధితతోడి (క)
కట్టుగా కథమతోడ (వ)
9. గొన్నదా (గ)
10. మాలుట గాని (క)
11. నవజ్ఞసేసిన (గ)
12. నవజ్ఞసేసి యొదవ నేయుదగుం (వ)

క. అలుగుచుఁ జెరుపఁగ నెయ్యెడ
కోఁదిఁ విచారింప శక్తిఁ గొన దొరలకుఁ దా
నలుగుటయె తనకు వలిగిన
యలుక విధంబందు[1] దశదిశాభరణాంకా. 38

క. తనవున ధనమున మదమున
జనపతి తమ్ములఁ దదాప్తజనముల గడవన్[2]
మసిదొడు[3] గృహప్రధానుఁడు
తన సంతతిలకు దాని దాత్రము జగతిన్.[4] 39

---

1. దొరలకుఁదాన్
నలుగుట తన కలుగుట యా
యలుకయని ధనలు దశదిశాభరణాంకా. (చ)
2. తమ్ములను దాఁపు జనులను గడవన్ (క)
తమ్ముల తదాప్త జనముల వడిఁన్ (గ)
తమ్ములఁ దదాప్త జనముల గూడఁగా (చ)
3. మనిపెను (క)
4. మను మంచికి బ్రిగ్గడికిను
మాను పెంపఁగిన పెంపుడవకును మాన్పఁగుఁ బిదపన్ (చ)

9. రాజ్యరక్షాక్రమము.

క. క్రూరుఁ బ్రజవిఘాతుచు, నొందఁగ[1]
నేరదు సౌమ్యుఁడుఁ గాన నృపతి ప్రజను[2] సా
ధారణ రూపంబున నయ
పారగుఁడై యేలవలయు[3] బుద్ధి నరేంద్రా. 40

చ. నయమునఁగాని భూమిఁ బ్రజ నమ్మదు, నమ్మనఁగాని యర్థసం
చయమునఁ దంత్రవృద్ధియును సాగదు, సాగినఁగాని శత్రులన్
జయిగొని[4] తూర్పరాదు, ప్రతిపత్[6] ముడంగినఁగాని భూమి యే
తియముగ నేలరాదనిరి కార్యచతుర్ముఖ[7] బుద్ధిభూపతీ. 41

క. నమ్మి ప్రజమూఁగు, బొంకమి
నమ్మికకును మొదలుగాన[8] నరపతి తన వ
క్కాత్మయిఁ[9] దప్పక లోకము
నమ్మింపఁగవలయుఁ గీర్తినారాయణుఁడా. 42

---

1. క్రూరుఁడగు విఘాత నొందఁగ (క)
2. నృపతియుఁ బ్రజను (క)
3. ధారకుఁడై యేలవలయు (చ)
4. చాలదు, చాలినగాని (క) (గ)
5. బయిచని (గ)
6. రిపుతతి (చ)
7. కార్య చతుర్ముఖ (చ)
8. మొదలు గాఁగ (క)
   పొంతఁ గాఁగ (చ)
9. వాక్యాయి నడపుచు (చ)

9. రాజ్యరక్షాక్రమము.

క. క్రూరుఁ బ్రజవిరోధు, నోడఁగ[1]
నేరడు సామ్యవశుఁ గాన నృపతి ప్రజను[2] సా
ధారణ రూపంబున నడు
పారఁగఁడై యేలవలయు[3] బద్దె నరేంద్రా. 40

చ. నయమునఁగాని భూమిప్రజ నమ్మదు, నమ్మినఁగాని యర్థసం
చయమునఁ దంత్రవృద్ధియును సాగదు, సాగినఁగాని శత్రులన్
జయిగొని[4] దూర్పరాదు, ప్రతిపక్ష[5] ముడంగినఁగాని భూమి యే
కఛత్రముగ నేలరాదనిరి కావ్యచతుర్ముఖ[7] బద్దెభూపతీ. 41

క. నమ్మ ప్రజమానఁగు, బొంకమి
నమ్మికకును మొదలుగాన[8] నరపతి తన వ
ర్తిల్పొయిఁ[9] దప్పక లోకము
నమ్మింపఁగవలయుఁ గీర్తినారాయణుఁడా. 42

---

1. క్రూరుఁడగు విరుద్ధ నొండఁగ (క)
2. నృపతియుఁ బ్రజసా (క)
3. ధారణుఁడై మెలఁపవలయు (చ)
4. చాలదు, చాలినగాని (క) (గ)
5. బయిచని (గ)
6. రిపుతతి (చ)
7. కార్య చతుర్ముఖ (చ)
8. మొదలు గాఁగ (క)
   పాటిగాఁగ (చ)
9. వాలిమ్మయి నడపుచు (చ)

క. తన్ను జగమెల్ల నమ్మఁగ
నున్నదియే మనువ,[1] యీగి మొగటిమి నెఱుకన్
నున్నంది జనులు[2] నమ్మఁగ
నున్నది దాఁటికి నీతిమతి బద్దెనరేంద్రా.[3] 43

క. రాజుల పతిక్రమింపఁగ[4]
భూజనులకు భయము పొడి వారయుకఁ యున్నన్[5]
రాజులు వెలుతురు గావున
రాజులకుం బొడి రాజరాజమనోజా. 44

చ. గనులు కృషిప్రపంచ మరికప్పము[6] సుంకము గోకులంబు నం
దనవనముల్ జలస్థల పథిస్థ[7] వణిక్క్రియ దుర్గరక్షణం
బనఁగలయిన్ని[8] మార్గముల నర్థము రోయుక[9] గేవలంబు కాఁ
వున పాలియించు రాజు సిరిఁబొందును రాజమనోజభూభుజా.

---

1. కౌచమున (గ)
2. యున్నింటి మొదలు నమ్మఁగ (గ)
3. నీతియు, మతి బద్దెన్నతో (గ) [illegible] (చ) ప్రతిలోకేదు. [illegible] (క) ప్రతిలోనిదని [illegible] జూపించిన పాఠము.
   క. తన్ను జగ మెల్లఁ గమ్మఁగ
   నున్నది కౌచమున నీగి మొగటిమి [illegible]
   నన్నింటను నరులు నమ్మఁగ
   నున్నగతి [illegible] నీతియు మతి బద్దెన్నతో.
4. పతిక్రమింపమి (గ)
5. యుండెన్ (గ)
6. అరిగప్పము (క) (గ)
7. పథస్థ (చ)
8. యిన్ని (క)
9. సూర్పక (చ)

క. పరికింప నీతిమార్గము
పరపతులకు నిదియె[1] బహుజనద్వేషముగా
దొరకొనియెడు లాభంబులు
పరిహరణీయంబు లండ్రు బద్దెనరేంద్రా. 46

చ. నవసిన వారిఁ బ్రస్తవమునన్ స్మృతిఁ బొందిన వారివారి, సాహసముఖవీరులన్, బనుల నుంకోఁ బ్రగల్భులఁ, వేఱులేని బాంధవుల, సమజ్ఞులన్[2] బుధులఁ దక్షుని శాంతుల భక్తి[3]యుక్తులన్
ధ్రువముగఁ బ్రోవలేని నృపతుల్ కుపతుల్ వరపద్మభైరవా 47

10. అరాజక పద్ధతి

క. పరికించి నఖిల వసుమతి ;
పతి పతిలేకున్నఁ జెడదు ; సత్యము[4] ధాత్రి
పతిలేనినాఁడు సత్య
స్థితి వసుమతి కండ్రు నన్నెచోడ నరేంద్రా. 48

---

1. కెల్ల (చ)
2. వివేకులం (చ)
3. శక్తి (గ)
4. జెడదు సత్యము (గ)
జెడదు స్వల్పమె (చ)

ఉ. మండలనాథు నాజ్ఞను సమస్త జనంబులు నోడి పాడిమై
నుండక మేరదప్పి బలియుం డబలుర్ మననీక పెద్ద మీ
న్గొండిక మీను మ్రింగు క్రియఁ గ్రొవ్వునఁ జంపుచునుండెనేని[2] య
మ్మండల మేలనిల్చు[3] మతిమంతులకున్ బరపక్షభైరవా. ౮౯

క. మండలము చెడినఁ బతిచెడు
మండలమును బతియుఁ జెడ్డ మాత్రమె చెడు[4] న
మ్మండలముఁ బతియుఁ గావఁడి
మండలక్రియ నుండవలయుఁ గొమరుగ[5] భీమా. ౯౦

క. నాయకవిరహితమును బహు
నాయకముఖ్యమును[6] బాలనాయకమును, స్త్రీ
నాయకమైనను చెడు[7] నర
నాయక రాజ్యంబు కీర్తినారాయణుఁడా. ౯౧

---

1. ద్రాఘ (క) (గ) (ప)
2. జంపుచు నుండెనేని (గ) (ప)
   జంపుచునుండ వ్రేక (క)
3. యుండు (గ) (ప)
   మేలియుండ (క)
4. మండలమున్ బతియుచెడిన మాత్రమున చెడున్. (గ)
5. కొమరరభీమా (గ). ఈ పద్యము (చ) ప్రతిలోలేదు.
6. ముఖ్యంబు (గ) (క)
7. స్త్రీ, నాయకమైచెడుసిరి నర, నాయకులకునంద్రము. (చ)

॥ సేవకపద్ధతి

క. నరపతుల లక్ష్మి విద్యా
పరిణతి[1] చతురులకు వీరభటులకు సేవా
పరులకుఁ దక్కఁగఁ దక్కొ
వ్వరికి[2] నగోచర ముదారవై రోచనుఁ డా. ॥౨

ఉ. అచ్చుగ నాప్తుఁడయ్యు శుచియయ్యు[3] మహాహితుఁడయ్యుఁ బంచినన్
జెచ్చెరఁ గ్రచ్చకాఁగ[4] పనిసేయఁగ నోపియు విద్యగల్గియున్
మెచ్చగ నర్థమిచ్చియును మిక్కిలిబీరము గల్గియున్ భటుం
డిచ్చ నెఱుంగఁడేని పతి కేవ[5] యగున్ బరపక్షభైరవా. ॥౩

క. పతికలిగి తానె పొలియును[6]
బతి నలిగించుటయుఁ[7] దానె భంగమునొందున్
బతి హితమె[8] కాని భటునకు
బతితో నాగ్రహము చనదు బద్దెనరేంద్రా. ॥౪

---

1. లక్ష్మీ విద్యాపరిణతి, (చ)
2. సేవా పరిణతులకుఁ బ్రొత్తరయఁగఁ బరుల కగోచరము (క)
ఈ పద్యము (గ) (ప) ప్రతుల లేదు.
3. సఖుఁడయ్యు (గ)
4. గ్రచ్చగాక (గ) గ్రుచ్చెగాక (క)
5. కేవమగున్ (గ) కేటికగున్ (క)
6. పొలియున్ (క)
7. నలిగించియును (చ)
8. మతమె (చ) ఇది (గ) ప్రతిలో లేదు.

క. నృపదార నిరీక్షణమును
నృపదాసీసంగమంబు నృపనయవిద్యా
నిపుణు లొడంబడ రెన్నడు
నపయశములు[1] గాన దశదిశాభరణాంకా. ౫౫

క. నరపతి ప్రస్తవమునఁ దన
పరిభవమునఁదక్క నొండు పట్టు[2]ల నెల్లన్
బురుషులకు నాత్మరక్షా
కరణము సైరణయటంద్రు[2] ఘననీతివిదుల్. ౫౬

చ. విడువక కొల్వఁగాఁదగు వివేకిని యట్టి[3] నరేశ్వరుండు చొ
ప్పడఁ దగఁడేని[4] మల్లకునిఁ బాయక కొల్వఁదగున్ వివేకి నాఁ
బడఁడఁట తాను మల్లకుని[5] భంగియు లేదఁట యిట్లు రెంటికిన్
నడిమి నరేంద్రుకొల్వుగహనంబు[6] బృహస్పతియంతవానికిన్ ౫౭

---

1. ... నవ్యముల (గ)
నపథ్యములు (క)
2. రమణీయమంద్రు – కార్య విధిజ్ఞుల్ (గ) పట్లను సేవా, పరులకు...... కరణీయ
మంద్రు కార్యవిధిజ్ఞుల్ (చ)
నొండుపట్లను సేవా
పరులకు నిజాత్మరక్షా
పరతయ రమణీయమంద్రు బద్దినరేంద్రా. (చ)
కరణము రమణీయమంద్రుగద బద్దినృపా. (ప)
3. వివేకి వివేకి నరేశ్వరుండు (క)
4. చొప్పడరగునేని (ప)
చొప్పడం దగునేని (గ)
5. బడెడియట్టి మల్లకపు భంగియు (గ)
6. గ్రహణంబు (క). ఈ పద్యము (చ) ప్రతిలో లేదు.

12 దుష్టసేవకపద్ధతి

ఉ. జీతము లూఁదికొందఱు పతిచిత్తము గూడఁగఁబోరు పోరులన్[1]
భూతలనాథునిన్ విడచిపోదురు పోవక యుండిరేనియున్
జేతురు[2] విగ్రహవ్యసనవృత్తి భయస్థులుగారు గాన సం
ఘాతమనస్కులై మనుమగల్ ప్రతిపక్షులుగాక భృత్యులే ౫౮

ఉ. చెందియుపాయ[3] మెవ్వరికిఁ జేయఁగనోపని దుష్టవర్గముల్
బొందఁగనేమి నేర్పుగుట భూమిప్రసిద్ధము[4] లిఙ్గితింగియున్
మందవిచారులై నిమిషమాత్రన[5] పాయము చేయు దోషులన్
బొందఁగ నిచ్చునెవ్వరికి బుద్ధియె రాజమనోజభూభుజా. ౫౯

క. ఉఱువాని కొల్వకుండియు[6]
నుఱువని తానాశ్రయించి యుండియుఁ బతిఁ బ
ల్మఱుఁ బఱతు రేని వారల
కొఱగామికి[7] మేర యెద్ది కొమరుర భీమా. ౬౦

---

1. పతిచిత్తముఁ గూడరు తారు స్వేచ్ఛులై (ప)
   ,, వారు ,, (ప)
   పతిచిత్తముఁ గూడరు దారు గ్రచ్ఛులై (గ)
2. భూతలనాథు వీడొదలి పోవఁగఁ జూతురు పోవకుండిరేన్ రేతురు (ప)
   ,, వీడుఁదలి ,, ,, చేతురు (ప)
   భూతలనాథునిన్ దొగ ... ండుగబోదురు పోవరేనియున్ వైతురు (గ)
   ఈ పద్యము (చ) ప్రతిలో లేదు.
3. యుపాయమెవ్వరికి సేయఁగనోపెడి భృత్యవర్గముల్ (ప)
   యుపాయ మెవ్వరికిఁ జేయఁగనోపదు భృత్యవర్గమున్ (గ)
4. పొందగ నియ్యకుండుటది భూమిప్రసిద్ధమె యిఙ్గితింగియున్ (గ)
   భూమిప్రసిద్ధము (ప)
5, నిమిషమాత్రి మపాయము (గ). ఇదియు (చ) ప్రతిలోఁ గన్పడదు.
6. ... రదని కొల్వకున్నది (గ)
   ఉఱరేని కొల్వకుండిన (ప)
7. యుండెడు పతి బల్మఱు లేకున్న యభృత్యుల కొఱగామికి (ప)

క. భేదమున శత్రుజనసం
వాద మనుష్ఠించెనేని వధ్యుఁడు శిర
శ్ఛేదము సేసిన వృత్తి
చ్ఛేదంబున కర్హుఁడంద్రు సేవకు నార్యుల్. ౬౧

---

13 దుష్టరాజపద్ధతి

క. కోప ప్రసాద గుణములలోఁ
గోపము[2] చూపుచుఁ బ్రసాదగుణ మియ్యడలం
జూపని నరపతి[3] గొల్చిన
పాపమునకు మేర యెద్ది బద్దెనరేంద్రా. ౬౨

ఉ. జీవితమీఁడు, మున్గడవఁ జేసినవృత్తి క్రమక్రమంబునం
బోవఁగఁ జూచుఁ దేజమునఁ బుట్టిన[4] లాభముదప్పసేయు స
ద్భావము బొంకుగాఁదలఁచుఁ[5] బాయక నేరమ రోయుఁగావునన్
సేవకులకు విరక్త నృపసేవ విపజ్జలరాశి ముంపదే. ౬౩

---

1. శత్రుజనసంపాదన మొనరించలేని వధ్యుడు రానిచ్ఛేదము సేసియు (గ)
నేని వలను గరానిచ్ఛేదము (ప). ఇది (గ) ప్రతిలో సంకీర్ణపద్ధతియందుఁ గలదు.
2. కోప ప్రసాదములలోఁ గోప మెచూపుచు (క) (ప)
" గోపము చూపుచు (చ)
3. నృపతిం (చ)
4. బుట్టెడు లాభముదప్పఁ జేయు (చ) (ప)
5. బొంకగా దగచు (క) (గ) (ప)

క. గడుసరి లోభుల కియ్యని
నుడువుల విస్తరము విని జనుల్ మతిచెడి చే
డ్వడియుండు టొండుపట్టుల[1]
కడుపునకును విఘ్నమండ్రు బద్దెనరేంద్రా[2]. ౬౪

క. నరనాథు కరుణభృత్యులు
సిరివలన నెఱింగికొనక[3] సిరివెలిగాఁ గ
ర్ణరసాయనములు వల్కెడు
ధరణీపతి కొల్వు[4] విడువఁ దగినది కాదే. ౬౫

క. పెనులేనివాఁడు నవసిన[5]
జనులం గలయట్టివేళ జనపతిబ్రోవ
న్మనుచూడిక[6] యీని పతికిని
బనిసేయఁగ భటుఁడు జేల బద్దెనరేంద్రా[7]. ౬౬

క. పనివినినఁ గొలువ వలయును
పని వినఁడేఁ దసముఁడానె పనివినవలయుఁ[8]
పని వినని నృపతిగొలిచిన
బని చెడు మనుజాధముండు బద్దెనరేంద్రా[9]. ౬౭

---

1. మతిజెడి యుండెడి పట్లన్ (గ) 2. కొమరెరభీమా (గ) 3. భృత్యుల సిరివలన నె తెలియుగాన (గ) 4. ధరణీశులవాఁడు విడువఁ దగినది కాదే (గ) 5. తన లేమివాడు వరసిన (ప) 6. మనుచుండి (ప)

7. ఈ పద్యము (చ) ప్రతిలో లేదు. (గ) ప్రతిలోని పాఠము.
... కూర్మికన్నుల
ధనహీనుండైననాడు తడవటుకడకన్
మనుచుండి యీని పతికిని
పనిసేయు భటుండు జేల బద్దెనరేంద్రా

8. దన్నుఁదానె పనిచిన వలయుఁగా
పనివినియు వినని నరపతి
పనిచేయు భటుండు జేల బద్దెనరేంద్రా. (ప)
పని దెలుపక వినవలయును
బని దెలిపిన యంతనైనఁ బాటింపఁ జనుఁగా (ప)

9. మహి బద్దినృపా (చ)

క. దొరవడయు[1] వలయు నొండెను
సిరివడయఁగవలయు నృపతిచేఁ భృత్యునకున్
దొరతనము సిరియు[2] వెలిగా
నరపతి తన యెఱుకముద్దె[3] నయుత త్త్వనిధీ. ౬౮

చ. అతిహితవృత్తినైహిక సుఖార్థము గొల్చెద రెల్లవారు భూ
పతుల పరత్ర కేఫలము భక్తిపురస్సర మిష్టమైన దై
వతమునుగొల్చినన్[4] మఱుభవంబునఁ బుట్టమి సంభవించు నా
శ్రితజనసేవకల్పకుజసేవయ[5] నన్నన గంధవారణా. ౬౯

క. కొలసముసేసియు నవసియుఁ
గొలిచిన ఋణమెట్లయీని కువలయపతియు[6]
కొ్కలు వేల యుత్తరోత్తర
ఫలసారమె రాజసేవ బద్దెనరేంద్రా. ౭౦

---

1. దొరతనము (చ)
   ధరవడయ (గ)
2. దొరయును సిరియును (చ) (ప)
   ధరయును సిరియును (గ)
3. తల యెఱుక (చ) (గ). నరపతులను గొల్చుచేల (ప) (వ)
4. భజించినన్ (గ)
5. వాశ్రితజనకల్పసేవ కుజసేవయ (గ)
6. గొలిచినఁ గొదవట్లయేనిఁ గువలయపతిదా (చ)
   కొలిచినఁ గొలువియ్యలేని కువలయ పతులన్ (ప)
   నవసినఁ గొలిచిన కొదవట్లయీని కువలయపతులన్ గొలుకేటి (వ)

క. నేరము చేసియు[1] నలుగక[2]
నేరకయుండెడు విరక్త నృపతింగడవన్
దూరస్థులు గాకుండెడు
వారలు దుర్మతు లుదారవైరోచనుఁడా. ౨౧

క. అనవస్థితుఁ[3] డవిచారుం
డను నభూభ్యపతికి నాప్తుఁడై కట్టనుఁగై[4]
మనఁ బ్రేతవిభుని ప్రజగా
ననుచరుఁ డట పోవు దశదిశాభరణాంకా. ౨౨

క. ఆశ్రయణీయుండగు పతి
యాశ్రయ మాశ్రయము గాక యార్యులకు నయో
గ్యాశ్రయమది యాశ్రయమే[5] ని
రాశ్రయ మెట్లట్లు దశదిశాభరణాంకా. 23

---

1. గలిగిన (గ)
2. నేరమి దొడరిన దిద్దఁగ నేరకయుండెడి (చ)
   ,, నలుగఁగ ,, విరక్త
3. అనవస్థిరు (గ) నృపతుల కొలువుల్ (చ)
4. దనదగుభూపతికి నాప్తుడవు వా
   డనుగై మను నోలిక ... ప్రజగా
   కను చరుడెటపోవు ... (గ)
   మననూలి యఖిల ప్రజగానను చరుఁడట (చ)
5. యాశ్రయ మాశ్రయము జనుల కశ్రమముని
   యోగాశ్రయము దలంచిచూడ (క)

14 దానశీలతాపద్ధతి

ఉ. దానగుణంబ యెన్నఁగఁ బ్రధానగుణంబది మున్నుగల్గినన్
గాని విశేషమై[2] పురుషకారము నిల్వదు లోభినాఁగఁ జ
న్నని[3] యశంబు సత్త్వము సహిష్ణుతయున్ విభవంబు విద్యయున్
మానము బీరమున్ వృథయ మానిసికిం బరపక్షభైరవా. ౭౪

ఉ. (శ్రీ) యగుచేలఁ జొప్పడును[4] శేషము వరములీయఁ జొచ్చినన్
బాయుఁడు[6] వెండి లచ్చికి నుపాయము గల్గునొ లేదొ యంచవి
ప్రాయము పుట్ట లోభిగుణభావముఁ జేకొననేని వాని (శ్రీ)
వాయునకాఁగ నమ్మునది భావన నన్నన గంధవారణా. ౭౫

ఉ. ఎత్తిన కాల కాని[7] సిరి కెన్నఁడు నిల్చిన కాల నిల్వఁగాఁ
జిత్తము లేదు కాన సిరి చెందినవాడ పరోపకారముల్
హత్తి కడంగి సేయఁ డెడరైనఁ బదంపడి వేఁడుకొందమన్
చిత్తమె కాని యుత్తమమనుచిత్తము పుట్టునె యెట్టివారికిన్.[8] ౭౬

---

1. యెందును (గ) (ప)
2. విశిష్టమై (చ)
3. మన్నని (గ) (ప)
4. దనుపు మన్ననయున్ వృథ బద్దిభూపతీ (చ)
5. శ్రీయగుఁ జెల్లఁ జొప్పడఁగఁ జేసఁటు (క)
6. పాయఁడు (క) ఈపద్యము (గ) (చ) ప్రతుల గన్పడదు.
7. కాలెకాని (గ)
8. ఇది (చ) ప్రతిలో లేదు.

15 లోకనీతిపద్ధతి

క. బలిమికిఁ బాడి తపంబున
కలుగమి సిరికోర్పు విద్యకభిమానము వా
క్ఫలమునకు[1] బొంకు వారయుమి
కులమున కాచార మొప్పుఁ గొమరుర భీమా. ౨౨

క. కుల మాచారముఁ దెలుపును[2]
గలిమి శరీరంబె తెలుపుఁ గల విద్యగతుల్
పలుకులనె తెలుపుఁ[3] గోరిక
కొలఁదులఁ గూడుములు తెలుపుఁ గొమరుర భీమా. ౨౩

క. హీనునకుం బలిమి పరా
ధీనునకుసుఖంబు దుర్మతికి రిపుజయ మ
జ్ఞానికిఁ బరత[4] నలిగిను
వానికి[5] స్థైరణ యసంభవము బద్దినృపా. ౨౪

---

1. వాక్ఫలమునకు (గ)
2. చెప్పును (చ)
3. కలిమి శరీరంబె చెప్పుఁ గల విద్యలు దా
   బలుకుబడి చెప్పుఁ గూరిమి
   కొలఁదులు కూటంబె చెప్పుఁ గొమరురభీమా (చ)
   గలవిద్యలు తాఁబలుకులనెచూపుఁ గూరిమికొలఁదులు చెయ్యలనెచూపు(ప)
4. సుచరిత (గ)
   బరమును (చ)
5. యలిగిన (క)
   కొలిచినవానికి (గ) (చ)

ఉ. చేతులు వత్సరూపముగఁ జేకొని[1] చేసి యభీష్టవస్తుసం
ఘాతములెప్పుడుం గురియు కామదుఘుల్ త్రిగుణప్రసిద్ధి[2] ధా
త్రీతల ధేనువుండఁ దమిదీఱమి[3] నన్యులనాశ్రయించి తృ
ష్ణాతురులైనఁ జొప్పడునె యర్థము రాఘవనోబభూభుజా. ౮౦

క. దాఁతలేనివాని విద్యయు
దరిద్రు మహిమయును మూర్ఖు తపమును బోడిం
బోరయని నరపతి రాజ్యము[4]
పరికింప నిరర్థకంబు బద్దె నరేంద్రా. ౮౧

క. జూదము సహగృహవాసము
వాదము కరిసనము పొత్తు వడ్డికిఁ దొడరన్
గాదిది తమలో[5] విరసో
త్పాదన కారణము లగుట బద్దె నరేంద్రా. ౮౨

క. తలకెడవై యుండఁ జు
ట్టలు[6] దోఁతురు లక్ష్మిఁ బొందుటయుఁ బాయుటదోఁ
బలుకరు గావున లక్ష్మీ
లలనయు చుట్టంబు మనుజులకు బద్దెనృపా. ౮౩

---

1. వత్సరూపమున చేకొని (గ)
వత్సరూపమునఁ జేకొనఁ జేసి (చ)
2. శుభప్రసిద్ధి (చ)
3. దగతీఱమి కన్యుల (చ)
4. బోరయని రాజ్యము మిగులన్ (చ)
5. వడ్డియు దొడరన్ గా దమలోనను (చ)
గాదు తమలోన (గ)
6. తలచెంద్రుకొలందఱు చుట్టలు (గ) (చ) (ప)
7. దోచుటయు (చ)

క. చేరఁబడి చెలులు చుట్టలుఁ
గోరి యభీష్టంబు పంచి కడువనిసిరి ని
స్సారము నిరర్థకంబు వి
చారింప నపారవిభవసంపన్నులకున్ ౮౪

క. ఎందును గార్యవిచారము
డెందము గలవాఁడె తీర్పు డెప్పరమైనన్
బొందించు నతఁడు గావునఁ[2]
బందకు మతిపుట్ట దండ్రు బద్దెన రేంద్రా. ౮౫

క. ఎంత మతిమంతులకు ధృతి
మంతుల కింతుల కటాక్షమార్గణవర్గం
బంతఃకరణము దూరని
యంతకె ధైర్యంబు దశదిశాభరణాంకా.[3] ౮౬

క. కర ముచితజ్ఞులు జాగులు
నోరు లోరిమెకు నెల్లవారి యుచితజ్ఞతయున్
బురులొప్పఁదమ్ముఁ[4] దొడరిన
నరిది యనుష్టింపఁ దశదిశాభరణాంకా. ౮౭

1. ఇది (చ) ప్రతిలో లేదు. (గ) ప్రతిలో దానపద్ధతియందు గలదు
2. డెందము గలఁగదు గావున (చ) (వ) ఈపద్యము (గ) ప్రతిలో లేదు.
3. ఈపద్యము (చ) ప్రతిలో లేదు.
4. కర ముచితజ్ఞులచేగమి లోరులోరిమెకుఁ దమ్ముఁడా మె. (వ) ఈపద్యము (గ) (చ) ప్రతుల లేదు.

క. స్నేహాలసులు సద్గుణసం
దోహాజలంబున నె పెరుగు దుర్గుణయు క
స్నేహితులవలన మాత్ర
స్నేహముఁ జెడునండ్రు రాజసిద్ధాంతవిదుల్.[1] ౮౮

క. అలుకయు పగ సౌజన్యమె
చెలి, యాసయు[2] కష్ట, మొప్పె సెగ్గము,[3] విద్యా
బలము గురుత్వము,[4] రాజ్యము
ఫల మాజ్ఞయ యండ్రు బుధులు బదెన రేంద్రా. ౮౯

క. క్రూరాహు లెగసి కదచిన
వారిధి యేమేర దప్పివచ్చినఁ బతి దాఁ
గ్రూరుండైనను ప్రజసం
హారముగాకున్న దశదిశాభరణాంకా.[5] ౯౦

క. ఆయంబు వ్రయము[6] నొడిచిన
శ్రీయగు, సమమైన దళము చెడకుండు, వ్రయం
బాయమున కధికమైనను[7]
పాయదు పేదఱిమి[8] సార్వభౌమునికైనన్. ౯౧

---

1. నయవిశేష విధిజ్ఞుల్ (గ)
2. మాసయు కష్ట (చ)
   ఆపెకష్ట (గ)
3. మురువు సేవ్యము (గ)
   మప్పసెగ్గము (చ)
4. విద్యాబలమే శీలము (చ)
   ,, వినయము (గ)
5. హారంబగు గాక బ్రతుకు నాశయు గలదే (గ) చెన్నపట్టణపు ప్రతి
   హారము గాకుండ నిలుచునా బద్దెనృపా. (ప)
6. వ్యయము (ప)
7. బాయమును నొడిచె కేనియు (చ)
8. పాయదు పెను లేమి (ప)
   పాయును సిరితొలఁగి (చెన్న)

క. దళముసకుం దగని భోగము
వలసిన యువి మేరదప్పి[1] వచ్చిన చేతం
గల పురులు మేని పురులును
బొలియుం బురుషులకు నంద్రుమ [2]భూపదిలీపా. ౯౨

క. పరిభవము దొడరు నెడలను
సురతమునందక్క నెల్లచోం బురుషున కా
భరణము సైరణ సతికా
భరణము లజ్జాగుణంబు బద్ధిన రేంద్రా.[3] ౯3

క. చెడినట్లయుండి మనుదురు
చెడని తెరంగున నెయుండి చెడుదురు మనుజుల్
చెడితిమని వగవం జెడమని
కడువీంగంగం జనునె యఱుకగలవారలకుం. ౯౪

క. ఎట్టిది పురుషు పురాకృత
మట్టిద మతిసంభవించు నట్టిర చెలులుం
జుట్టలు నగుదురు కర్జం
బట్టిద వర్తిల్లుంగడంకె యట్టిద పుట్టుక.[5] ౯౫

---

1. దళమునకు దగినభోగము వలయును యువిమేరదప్పి (ప)
2. బొలియును భూపతులకంద్రుము (ప) ఈపద్యము (గ) (చ) ప్రతుల లేదు.
3. ఇది (గ) ప్రతిలో లేదు.
4. ఇది (గ) ప్రతిలో గన్పడదు.
చెడితివని వగను జెడనని
కడువీగునుజెందం డెఱుకగల మనుజాడిలకు (చ)
5. గడంకెలట్టిద పుట్టుక (క)

చ. పిసిడియొకప్పుఁ, డాజిముఖభీతుఁడెబూతు, కృతఘ్నవృత్తికిన్
విసువనివాఁడె మాలఁ డవివేకియొచీకు, శఠుండె సోమరి
వ్యసనియు[1] కాతరుం, డనృతవాదియొకల్లరి, మూర్ఖచిత్తుఁ డాం
దసుడె మృగంబు కొండియుఁడెదాయ దరిద్రుఁడె వేదురెయ్యెడన్

క. వలను గలవా రసాధ్యుల
కలుగ రపథ్యముల చవులనాఁగరు లోభిం
గొలువరు విర క్తవనితం
గలువరు దుర్జనుల గోష్ఠి గలయరు ప్రీతిన్.[2] ౯౭

క. సందియము లేమి వ్రాలను
నందము, పురుషానుకూలయగుటను లస్త్రీ
కందము, మగవానికి నిజ
మందము[3] మర్యాద పతికి నందం బొదున్. ౯౮

చ. కులమును ఫ్రౌఢిచేఁ జెలిమి కార్పణిచేఁ దనయుండు ముద్దుచేఁ
బలుకనృతంబుచే నెలతపానముచే[4] మునిసంగమంబుచే
వలను ప్రతిజ్ఞచే దొరవివాదముచే పురుషుండు లేమిచేఁ[5]
గలిమిమదంబుచే మది[6] వికారముచేఁ జెడు బద్దిభూపతీ. ౯౯

---

1. శఠుండె దొంగ దుర్వ్యసనియు (చ)
శఠుండ పామర వ్యసనియ (క)
శఠుండ మూర్ఖ దుర్వ్యసనియ కావరుండు. (ప)
2. ఇది (చ) ప్రతిలో లేదు. చవులకలకరు (ప)
చవుల కడఁగరు (చెన్న)
3. మగవానికి వలువందము (గ)
,, వలవందము (క)
4. నడత పానముచే (క)
బిడెము పానముచే (చ)
5. గుణ మొప్పలేమిచే (చ)
తన రొప్ప లేమిచే (క)
6. మతి (క)

క. కడఁగి యగోచర వస్తువు
పడయుదునని యెంత[1] యాసపడఁ దొడఁగ జనుం
డెడ పసి వేదనపడఁజే
డ్వడు బేలయనాఁగ నిడుమపడుఁ గడుఁ జెడఁగన్. ౧౦౦

చ. అమరఁగ విద్యగల్గిన మహాత్మున కెద్దెసవోయినన్ స్వదే
శము, కడవన్ సమర్థున కసాధ్యము యెద్ది కడంగి[2] చేసినన్
సమధుర వాణియైన గుణశాలికి నెయ్యురె యెవ్వరున్ బటు
త్వము[3] గలవానికిం గొలువు తద్దఱుఁగంట[4] బద్దెభూపతీ. ౧౦౧

క. అగుటయుఁ గాకియు విధివశ
మగు తెలియఁగక[5] తనవశంబె యని డెందములోఁ
వగ చెడు మూర్ఖుఁ[6]డ గనుంగొని
నగఁడె విధాతృండు కీర్తి నారాయణుఁడా. ౧౦౨

క. కాని యదికాద యయ్యెడు
దాని కవశ్యంబు[7] నన్యథాభావమిలన్
గానేర దింత యెఱుఁగని
మానిసి చింతాసముద్రమగ్నుఁడు గాఁడే. ౧౦౩

---

1. యాసపడుచుండు జనుం
డెడపడని మనోవేదన
పడుఁగీడ్వడు బేలనంగఁబడు నిడుముఁబడున్ (ప). ఈపద్యము (గ) ప్రతిలో లేదు.
2. దొడంగి చేసినన్ (గ)
3. ధటత్వము గలవానికిన్ (గ)
4. తద్దఱఁగది (ప)
5. ముగుతెంచక (గ)
6. ముగుదం (గ)
7. కాని యది గాదు యెయ్యది దాని కవశ్యంబు (గ)

ఉ. మాసినవాఁడెమూల యభిమానియె మేనువు నావధర్మముం
చేసినవాఁడె వేల్పు కృషిసేయనివాఁడె దరిద్రుఁడా వుర్లన్
బాసినవాఁడె బేల యొరుఁబల్కనివాఁడె ప్రభుండు రాజులన్
డాసినవాఁడె ధీరుఁడు దృఢంబిది నన్నవగంధవారణా. ౧౦౪

ఉ. వాన సమ సజీవుల కవశ్యము[1] ప్రాణము ప్రాణమైన య
వ్వానయు బల్మెయుం గురియవచ్చినఁ దిటుదు రెల్ల వారలున్
హీనమనస్కులై రెట్టులయిండ్లకుఁ బల్మియుఁబోవునేనియుం
మానిసికట్లు[2] వచ్చు ననమానమునూనము మానభంగమున్ ౧౦౫

చ. సిరిగలవాఁడె[3] మేనఁదనజీవము గల్గినవాఁడె కాలముం
దిరుగనివాఁడె తేజమెసఁగ్రెవ్వనివాఁడె యనేకదుస్థితుల్[4]
పొరయనివాఁడె మానవులు[5] బుద్ధిదలంచి పరోపకారముల్
తిరముగఁ జేయుటొప్పు[6] నదిలేనిఁ జేయ విధాతశక్యమే. ౧౦౬

క. అజ్ఞానమూఢునకు స
ర్వజ్ఞునకుం దక్క దుఃఖవారణ మత్య
ల్పజ్ఞులకుఁ బాయదని[7] త
త్త్వజ్ఞులు చెప్పుదు రుదారవైరోచనుఁడా. ౧౦౭

---

1. కవవ్యము (X)
2. యిండ్లకు నెప్పుడుబోవుట్టి సమ్మానికైన వచ్చు (X)
3. వాఁడెయనుటకు (చ) ప్రతిలో చోటగలదు.
4. చోటను దుఃఖసంఘముల్ (చ)
5. పొరయనియట్టి చోటుందగఁ బుద్ధిదలంచి (చ)
6. చేసినఁ జేయ విధాత్రికిఁ జేయను ధాతశక్యమే (చ)
7. దుఃఖావాసరమతి యల్పజ్ఞులకుం గాదని (X)

క. తీర్థప్రధాన నిజభో
గారంభాంచు[1] నరమరము ధరన
త్వర ధనలోభివడసిన[2]
యర మనరకము దశదిశాభరణాంకా. ౧౦౮

క. ఒనరఁ బురాకృతకర్మకు[3]
ననురూపము చిత్తవృత్తియగుటయు[4] కర్మం
బను సూది పిరిది త్రాడై
చను మతి తనవశముగాదు సర్వజ్ఞనిధీ.[5] ౧౦౯

క. ఆపదఁ దూలినఁ[6] బగతుర
చేపడినను జాలలేమిఁ జెందినచోటన్
భూపతి కోపించినచోఁ[7]
బ్రాపగు నాతండు ఘనుఁడు బద్దెనరేంద్రా. ౧౧౦

క. ఆపద్వినీతులగుదురు
కాపురుషులు పరమపురుష[8] కారణికగుణాల్
(శ్రీ) పాటింప వినీతులు
నాపద్దశకంటె[9] దశదిశాభరణాంకా. ౧౧౧

---

1. ముపార్జించు యర్థమది యర్థము (క)
2. వ్యర్థధనలోభి బడసిన (క)
3. బురాకృతఫలమునకు (చ)
4. యగుటను (క) (చ)
5. సర్వజ్ఞానకర (క) (చ)
6. యగుచో వైరులచేపడుచెడ యధికలేమి జెందిన పిదపన్ (క)
7. గోపించినతరి......టంబు ఫలయు బద్దెనరేంద్రా (క)
8. పురుషకారగుణాల్ (శ్రీ)। ప్రాపింప వినీతులగుదు। రాపద్దశకంటె (వ)
9. యాపత్సమయమున (క)

క. నయమన్నఁ బాలు ద్రావరు
భయమన్న నమేధ్యమైన భక్షింతురు నా
నయము భయంబులలోపల
భయమే నయమండ్రు బుధులు బద్దెనరేంద్రా.[1] ౧౧౨

క. గృహమొప్పు గృహిణిచేతను
గృహమును గృహిణియును నొప్పుఁ గొడుకులచేతం
గృహమును గృహిణియుఁ గొడుకులు
బహుసంపదనొప్పుచుండ్రు బద్దెనరేంద్రా.[2] ౧౧౩

ఉ. సున్నములేనివీడెమును జూడఁగ రంజనలేని వేశ్యయుం
వెన్నెలలేని రాత్రియును వేదముశాస్త్రములేని విప్రుఁడుం
జన్నులులేని జవ్వనము చందమెఱుంగఁగ లేని కావ్యముం[3]
మన్ననలేని రాజ్యమును మానుగ[4] నొప్పదు బద్దెభూపతీ. ౧౧౪

చ. ధరణిపుఁ డాజ్ఞచే శుభము దైవముచేతఁ దపంబు శాంతిచే[5]
సురతము ప్రౌఢిచేఁ బలుకు సూనృతుచేఁ గులమాత్మవేదిచేఁ
బురు[6] లుపకారిచేఁ గవిత పూజ్యతచే సతి సాధుశక్తిచేఁ[7]
బురుషుఁడు తాల్మిచే మహిమ పుణ్యముచే వెలయుం యశోనిధీ.
౧౧౫

1_2. ఇది (గ) (చ) (ప) ప్రతుల గన్పడవు. బద్దెన కృతియనఁగాదని తోఁచెడిని.
3. శాంతములేని తపోవిశేషముం. (క)
4. చిన్నములేని రాజ్యరమ చెప్పుగనొప్పదు. (గ)
మన్ననలేని కొల్వు మఱిమానఁగనొప్పదు (క)
5. నరుఁడు దైవముచే దైవంబు మర్త్యుచే (చ)
దైవముచేతను వేల్పు మర్త్యుచే (ప)
6. పరులుపకారిచేఁ గలిమి బంధులచే దొర ధర్మబుద్ధిచే (చ)
7. సతి సాధుభక్తిచే (ప)

చ. పలువురతోడి విగ్రహము బాంధవవర్గముతోడి గర్వముం
గులసతితోడి రాపుఁజును[1] గురునితోడి సఖిత్వముఁ మహా
బలయుతుతోడి పోరుఁ[2] బరభామలతోడి రహస్యభాషలుం
దలఁపఁగ హానికార్యములు తప్పవు నన్నప గంధవారణా[3] ౧౧౬

చ. ధరణియుతల్లి తాఁగనిన తల్లియు వేల్పు గుణంబు మేనికా
భరణము బుద్ధిరూపు కులభామయు సంపద బొంత వేధసో
దరుఁడిలఁ బ్రాపు చంపమి యధర్మవు క్రోధమహాతకంబు మ
త్సరమ వినాశహేతువు విచారమె సారము బద్దభూపతీ[4] ౧౧౭

చ. అఱమరలేక చెడ్డయెడ నక్కఱదీర్చిన యట్టిమిట్టముం
దటిఁదమకించు భర్తకు[5] పతాపము సేయక పొందు కోమలిం
నెఱయఁగ లేమిఁజూచి కడు నెయ్యము తోడ దలంచుభూపతిన్[6]
మఱతురె యెన్ని[7] జన్మముల మానసకోన్నత బద్దభూపతీ ౧౧౮

---

1. కులసతితోడి పోరు కదనుబ్రాతుని (చ)
2. రాపు (చ)
3. కార్యము లుదారగుణాకర బద్దభూపతీ. (క) ఈపద్యము (గ) ప్రతిలోలేదు.
4. ఈపద్యము (గ) (చ) ప్రతుల లేదు.
5. దతిఁ దగనీని చోటనుపతాపము (చ)
6. నెఱయఁ గ్రమక్రమంబెతీఁగి నెయ్యముఁజేసినయట్టి భూపతిన్ (చ)
7. కోటి జన్మముల (చ)

ఉ. నేయఘకంబె విద్య[1] మఱి నీతివిలాసము[2]కంబె బుద్ధి యా
చారముకంబెఁ బావనము సత్యముకంబె[3] సుఖంబు నెల్లచో
సైరణకంబె మెమఱపుఁ జాగముకంబె యశంబు దుర్జనుం
జేరుటకంబె నెగ్గు మఱి చెప్పఁగ లేదు[4] ధరాతలంబునన్. ౭౭౯

చ. [5]కరిసనమోపిచేసినను గర్ణునిఁగొల్చిన హీనమాడినన్[6]
దిరిసన ధాత్రి[7]రోసి పర దేశముపోయిన విద్యగల్గినన్
సిరి తనపూర్వజన్మమునఁ జేసినయంతయుకాక కల్గునే
పొరలిన వ్రేలఁబడ్డఁ[8] దలపోతలుపోసిన వెచ్చనూర్చినన్. ౭౮౦

ఉ. [9]శ్రీవిభుఁడైన బద్దెనృపశేఖరుఁ సేసిన నీతిశాస్త్రము
క్తావళి శిష్టలోక హితమయ్యెడుఁ గావుత నాడునాటి[10]కిం
దీవర గర్భుఁడుం శశియుఁ దిగ్మమరీచియు భూతధాత్రియున్[11]
దేవగణంబులుంబుధులుదిక్పతులుం గలయంతకాలమున్.[12] ౭౮౧

---

1. ఈపద్యము (x) (చ) ప్రతులలేదు.
   వింత (ప)
2. విచారము (ప)
3. ~~సత్యముకంబె మహావ్రతంబు సం~~
   పారముకంబె మాయ గుణిసంగతికంబె సుఖంబు దుర్గుణిం (ప)
4. మఱిఁ జెప్పఁగ నెద్ది (ప)
5. ఈపద్యము (x) (ప) ప్రతులలేదు.
6. కరిసన మెప్పఁజేసి కదనా నృపుఁగొల్చిన జాడమాడినన్ (చ)
7. దిరిసిన నిల్లు (చ)
8. మిట్టిపడ్డ (చ)
9. బద్దెవిభుచేసిన నిష్కలనీతిపార (చ) నిర్మల (ప)
10. శిష్టలోక హృదయప్రియమై యలరారుఁగాత (చ)
11. హరియుఁ దేజమెల్పులుగఁ జంద్రసూర్యులుంగా (చ)
12. ఇది (x) ప్రతిలోలేదు.

ఉ. [1]బద్దెనసీతి యెవ్వరు ప్రభాతమునం బఠియించి రేని వా
రద్దసకేఁగి రేని తమయింట సుఖంబున నున్నయట్ల యా
పద్దశవాయు శత్రులును బంధుల గావున భద్రవాక్యముల్
పెద్దలు పెంపుచేసి కడుఁబెంపుననుండుదు రెల్లకాలముఁ. ౧౨౨

క. పెద్దలనీతుల లోపల
బద్దెననీతియె సునీతి పరమార్థము[2] శ్రీ
పెద్దయగుఁ జదువఁగలిగిన[3]
బుద్ధియుఁ బ్రాజ్ఞతియుఁ గలిగి భువిలో వెలయుఁ[4]. ౧౨౩

గద్య. ఇది శ్రీ లక్ష్మీవల్లభ పాదపద్మారాధక[5] కమలాప్త
కులపవిత్ర సన్నవగంధవారణ రాజరాజమనోజాంక[6]
బద్దెనాఖ్యప్రణీతంబైన రాజనీతిప్రకారం[7]బన్నది
సర్వము సంపూర్ణము.[8]

---

1. ఇది (గ) (చ) (వ) ప్రతులలేదు.
2. నీతియను నీతి పరమార్థము (క)
   నీతియె సునీతి పరమార్థము (గ) (వ)
3. జదువ దొంగిన (గ)
4. శుభము పుణ్యము గలుగుఁ.
5. పద్మారాధన (చ)
6. రాజమనోజ రాజాంక (చ)
7. నీతి సారంబందు లోకనీతి ప్రకారంబున్నది చతుర్థాధికారము (చ)
8. (గ) ప్రతిలో గద్యలేదు.

(ప) ప్రతిలోని యధికపద్యములు

క. అతిమహిమోన్నతియును సం
పతియును జేయునది యర్థభారనియోగ
స్థితి తంత్రములకు మంత్రికిన్[1]
బతిజేయుట బుద్ధి[2] గాదు బద్దెనరేంద్రా.

చ. పెఱికినవాని నాటుచును బెంపుగఁ బూచినవానిఁ గోయుచున్
గుఱికలవాని నొంపుచును గూడినవన్నియుఁ బాయఁ జేయుచున్
గఱకుల నెల్ల నేఱుచును గంటకవర్గము వేళ్ళ నెత్తుచున్
మఱి యవనిరాజు వర్ధిలును మాలకరింబలె బద్దభూపతీ.[3]

క. శ్రీ తన్వీచిత్తజరూ
పాతి[4]శయోన్నతుఁడ బద్దెనాఖ్యుఁడ బుధసం
ప్రీతి మనస్కుఁడ సేవక
నీతులు రచియింతు[5] సభమనీషులు పొగడన్.

క. విను పేదఁ గూర్మి కన్నులఁ
గని నిర్ధనుఁడైన నాఁడు కడవక క్రేవన్
మనుచుండి యీసి పతికిని
పనిసేయఁగ భటుఁడు బేల బద్దెనరేంద్రా.[7]

---

1. సత్యార్థమార్గభార నిమగ్నస్థితియును దంత్రము మంత్రికి (చ)
(గ) ప్రతిలో (ప) ప్రతిలోని పాఠమే కలదు. స్థితియును దంత్రము మంత్రిని (ప)
2. బతియిచ్చుట నీతిగాదు (చ)
3. ఇది (గ) (చ) ప్రతులలేదు.
4. శ్రీతన్వీ భూషితవిద్యాతి. (చ) శ్రీతన్వీవిభూసుత. (చ)
5. వివరింతు (చ)
6. మెచ్చన్. ఇది (చ) ప్రతిలో సేవకనీతి ప్రకరణమందు మొదటిపద్యము.
7. ఇది (గ) (చ) ప్రతులలేదు.

క. భానుకులభూషణుండను
భానుతవిక్రముఁడ బద్దెభూపతిఁ గవి స
న్మానితుఁడ లోకనీతు ల
నూనో క్తి నొనర్తు నధికనూత్నప్రౌఢిన్.

క. పరివారము వలె పేటికి
నరనాథుఁడునాఁకఁ గూర్చునా పలమునుమా
నరనాథు కూర్మికిం బను
బరివారము కూర్మి మేలు బద్దెనరేంద్రా.

క. చేతనగువాఁడు వైరుల
కే తెలఁగున వంగె నేని కీడుండగునా
యేతము సిడిదా వంగదె
పాతాళము నీరు తేను బద్దెనరేంద్రా.

---

1. దీపకుండను (చ)
2. లోకనీతులు, నేనర్థినొనర్తు నధికనిపుణత్వమున (చ)
ఇది (చ) ప్రతిలో లోకనీతి ప్రకరణమున మొదటిపద్యము.

క. సతియును బతియును జెలిమియు
వితతముగా నడవ దేని విడువఁగవలయున్
సతి రంభయైనఁ గానియుఁ
బతి యింద్రుండైనఁ జెలిమి ప్రాణంబైనన్.

ఉ. ఏలినవాని నారభము నింతిని జీవధనంబు విద్యయున్
దేలఁగ బుచ్చి మైమఱచి త్రిమ్మరి నిత్యముఁ జూడకుండినన్
బోలఁగ దీవెయట్ల తనుఁ బొందిన మానము బొందునట్ల యా
ప్పాలసుఁడైన నొండ్లకును బాల్పడు నన్నవగంధవారణా.

క. సుతుకడకును దన కూర్చిన
సతికడకును వేల్పుకడకు సదురుకడకున్
బతికడకు రిత్తచేతుల
మతిమంతుల కేఁగఁజనదు మహి బద్దెనృపా.

చ. ఒరుసతితోడి కూటమియు నుత్తముతోడి విరోధమున్ మహా
నరపతితోడి హాస్యమును నాగముపై శయనించు నిద్రయున్
గురుల నవజ్ఞగాఁ బలుకు క్రూరుని మెచ్చులి సేయువానికిన్[1]
స్మరణము శీఘ్రమేకలుగు[2] మానగుణోన్నత భద్రభూపతీ.

క. నెలనెల కొక్కొకపరి క్రొ
త్తలుఁ బ్రాతలు నగుట నవ్విధంబున ధరణీ
శుల కిల నూత్నప్రియముగఁ
గొలుచుట భటులకును నీతి కొమరభీమా.

---

1. క్రూరుల వాత్తులఁ జేసికొంటయున్ (చ)
2. మరణము దెచ్చు శీఘ్రగతి (చ)

క. చాఁజాలినఁ దగఁ జేతం
బేఁజాలని రాజు గొలుతు రేల రణములోఁ
బోఁజాలక నిల్చిన యటు
పోఁజాలక తిరిగి నేనిఁ బ్రోతురె నృపతుల్.

క. నరపతి చెడఁడే తప్పని
పరివారముఁ గాఁపువారుఁ బాలక విద్వ
ద్వరకవి గాయక నర్తక
పరివారము లేనినాడు బద్దెన రేంద్రా.

క. తగఁ బ్రోచువాఁడె దైవము
తెగఁబలికినవాఁడె వెఱ్ఱితిమిరుంగొంతే
సెగఁబెంచువాఁడె చుట్టము
జగముల నరులకు వివేకచతురాననుఁజా.

ఉ. పట్టము లంచముం[1]బసయు వైద్యము వేశ్యయుఁ బూటకూలియుఁ
జెట్టియు మెట్టయున్నగతి చేగము[2] భోగము పన్నిదంబుఁ బై
ఘట్టములుం గవీంద్రుఁడును[3] పుంగవుఁడాడిన నాడిక్రోలుచేఁ
పట్టిన నబ్బుఁగాని బడిబాసిన నబ్బదు బద్దెభూపతీ.

క. క్షితి నవ్వ్యథనము ద్రాఁచఁగ
సతిశయముగఁ దన్నువడాఁప సవ్యాధి నవ్వన్
సుతు ముద్దాడఁగ నవ్వన్
బతిఁ జూచిన జారకాంత బద్దెన రేంద్రా.

---

1. జోస్యము నొజ్జ కూలియుఁ (చ)
2, జట్టియు బొట్టకూలియును జాగము భోగము పన్నిదంబు చే
పట్టయుఁ గవిత్వమును పన్నను సుంకము వాడికోలు చే
~~పట్టునఁ గోలుపోయి తిరిచాసినఁ జేరదు భద్రభూపతీ (చ)~~
సాగము (చ)
3. చేపట్టలముల్ గవీంద్రులును (చ)

చ. కొలువఁగఁ గొల్వఁగాఁ బతికిఁ గోపమువచ్చినఁ గాణయాచికై
నిలువఁగ నిల్వఁగా ఋణము నిక్కముపచ్చిన వక్కతినచోఁ[1]
బిలువఁగ బిల్వఁగా సఖుఁడు వీఁగుచుఁ బోయిన మానఁగాఁదగున్[2]
గొలువును గాణయాచియును గూర్మి సఖిత్వము గొబ్బుగొబ్బునన్.

క. పదివేల సురలు గొల్వఁగ
బ్రదికెడు నింద్రుఁడవు నేలఁబో [illegible]
మదిలోని మరణభయమును
బ్రదుకాసయు నొక్కఁడీటఁ బద్దిన రేంద్రా.

చ. వెరవరి గానివానిఁ గడు వేసరిచుండెడివాని మాటలన్
సరసుఁడుగానివాని మతిచాలనివానిని లంచమిచ్చినన్
బొరసెడువానిఁ బోయినెడ పొందికెఱుంగని[3]వాని ధీరుఁడై
పరఁగనియట్టివానిఁ బనిఁబంపినఁ గీడు వివేకభూషణా.

ఉ. అక్కజమైన భాగ్యనిధియైన నరుఁడొకరుండు పుట్టితే
నొక్కనివంక వేవురు ప్రయోజనులొందరు వాఁడుచిక్కితేఁ
జిక్కుడు రుద్విలో గణనఁ జేయఁగఁ బెట్టిన లెక్కఁ జెంపగాఁ
జిక్కిన సున్న లాకృతిని జేవదొలంగి వివేకభూషణా.

---

1. కూర్మి గల్గుచో (చ)
2. ప్రియుఁడు......విడువగా వలెన్ (చ)
3. బొరసినవానిఁ, బోవునెడఁ బ్రొద్దులు పుచ్చినవానిఁ, ధీరుఁడై
భయపనివాని రాజు పనిపంపుటకీడు ... ... (చ)

ఉ. క్షీరము నీరికై తన విశేషగుణంబు నొసంగె నీయనా
నీరము బాలకై దహననిష్ఠురకీలలనింకె నిండనా
నీరువియోగమైన పగనే దెగటార్చెదనంచుఁ బొంగె నా
నీరు మరల్చిన న్మరలె నెయ్యము లిట్టివి రాజభూషణా.

క. అనఘా విను ముద్యోగికి
ధనమొండెను కీర్తియొండెఁ దగుచావొండెన్
వినుము నిరుద్యోగికి మఱి
ధనకీర్తులు లేవు చావు తథ్యంబరయన్.

క. నోరంట బావినీళ్ళను
నీరంటిన తలను దేగవిూయని దొరకున్
మూరంట బడ్డబండ్లను
బారంటనె తొలఁగిపొమ్ము బద్దెనరేంద్రా.

క. పతి యెఱుఁగక చెప్పిన మన
పతి విషమంబగను దోఁచు నది యెట్లన్నన్
సుతుఁ జంపఁ బోచుఁ గామిని
పతిగలయఁ జేరు వేళ బద్దెనరేంద్రా.

క. తనమనవి తానె చెప్పిన
మనుజుని కందేమి ఫలము మహిలో వనజా
నన తనకుచములు తానే
పనిగొనె నందేమి సుఖము బద్దెనరేంద్రా.

ఉ. వేదముకంటె విద్య మురవిద్విషు[1]కంటెను వేఱె దైవముఁ
జాదులకంటెఁ బువ్వులును జాహ్నవికంటెను బుణ్యతీర్థముల్
జూదముకంటె వాదమును సుంకరికంటెను బాపకర్మముల్[2]
లేదనుకంటెఁ గష్టమును[3] లేదు మహిం బరపక్షభైరవా.

---

1. పురవిద్విషు (చ)
2. పాదరుకంటెఁ జెట్టమును జూదరికంటెను బాపకర్మముల్ (చ)
3. బాపమును (చ)

ఉ. న్యాయము వాయుచుం[1]నృపతినాఁడు సమస్తము పాసె సజ్జనుల్
పాయుదు రూరుపాసు, కులభామిని వాయుచు నిల్లుపాసు, లేఁ
ద్రోయను రూపసంపదయుఁ బాయుచు దేహముపాసు, ధర్మముల్
వాయుచు మూఁడులోకములు పాడగు సన్నుత గంధవారణా.

(గ) పరిష్కృతిలోని యధికపద్యము

క. జవ్వన మంకురమైనను
పువ్వుల నేమగును నెలమిఁ బూ...నైనన్
నవ్వులకునైన దాసము
గ్రొవ్విరులకునైన నొప్పు కొమరుర భీమా. (102)

(చ) చిత్రాడవారి ప్రతిలోని యధికపద్యములు

క. శ్రీరామారమణీయుని
మారామారమణు వాగ్రమాహృదయేశున్
గౌరీ మురారిఁ బురారి న
ఘారి హృషీకేశు నీశు భజింతు మదిన్. ౨-౧

క. ఆలిని భృత్యునిఁదగ దయ
నేలినపతి పెద్దయగును నేర్పతి[2]యుంటన్
మాలుదు రతడొల్లనినాఁ
డాలూర్వశియైన భృత్యుఁ డర్జునుఁడైనన్. ౩-౪

క. ఒరుసల్లరిగెడు కాంతకు
వరపున కమరక్తమైన వనితకు విషయా
తురలై క్రమ్మరు[3]సతులకుఁ
బరిభవములు వచ్చునండ్రు బద్దెన రెంఢ్రా. ౧౪

---

1. దప్పినా నృపతి (చ)
2. నేర్పరికొంటెన.
3. క్రమ్మరు

క. సిరికిరుచి శైత్యంబా
హారమునకు వేఁడి రుచియు నంగజకేళిక్
దారుచి యనుకూలస్త్రీ
సారంబగు చెలిమి రుచి రసజ్ఞులకెల్లన్. ౪-౧౭

ఉ. తక్కువ పేదవాని తగు దానము దానము, పెద్దవారిలో
నెక్కటిబూని యగ్గలిక నేగు చలంబు చలంబు, పోరిలోఁ
జెక్కువిధంబులం బొడుచు వీరము వీరము, రాత్రి యేకతం
బొక్కనియాలు పైఁబడిన నోలని శౌచము శౌచ ముర్వరన్. ౪-౧౮

క. రిపుహాతు పాముహాతును
గపటుండగు విప్రుహాత్రు గడుసరిహాత్రున్
విపరీతభార్యహాతును
నెపమునఁ దావిడువకున్న నేరము వచ్చున్. ౪-౨౨

ఉ. ఏనుఁగు దోమఁ జేయు గుణహీను గుణోన్నతుఁ జేయు సింహమున్
బూని యజంబు సేయు మగపోల్ల బరాక్రమశాలిఁ జేయు స
న్మానుని హీనుఁ జేయు గడుమందునిఁ జాలవివేకిఁ జేయుఁ దా
గాన ధరిత్రి దైవమును గాదనరాదు వివేకభూషణా. ౪-౨౪

క. ఖ్యాతిగ బద్దెన చెప్పిన
నీతియుకడునొవ్వ సకలనీతులలోనన్
భాతి యొనర్చుచు భువిలోఁ
బూతసుబుద్ధియు యశంబుఁ బుణ్యము నిచ్చున్. ౪-౩౨

---

1. పెద్దవారిలో
2. పర్వను
3. గల్గున్

సకలనీతిసమ్మతమున నుదాహృతములైన యధికపద్యములు

గీ. తడవు బెంప నేర్చి తమకాలముల వృక్ష
ములును బశువులు ఫలములును బాలు
నొసఁగునట్లు రాజు పొసగంగఁ బ్రజఁ బ్రోవ
బ్రజయుఁ బిదపఁ బతికి ఫలములిచ్చు. ౧౦౯

క. జనపతికిఁ బ్రజాపాలన
మున సద్గతిగలుగు వర్థమునునగుఁ దప్పి
జనమున ధర్మక్షయమును
ధనహానియు నపజయంబుఁ దగ సిద్ధించున్. ౧౧౦

క. వ్యవసాయము కొలఁదియు దే
శవిధముఁ గాలంబుఁ బూర్వసంచితమగు సొ
మ్ము విచారింపక యుబ్బునఁ
దివిరి వ్యయముసేయు నరుఁడు దీనతఁ బొందున్. ౧౩౦

గీ. తనకు నాయమైన ధనములో నాలవ
భాగ మొండె మూఁడుపాళ్ళ పాల
నొండె నర్థమైన నుచితంబుగా నిం
క్కలి వ్యయంబు సేయ వలవదధిప. ౧౩౧

క. ధనధాన్య వాహనము లెడఁ
జనపీఁదగుఁ గానియెట్టి జనవరికైనన్
వనితలయెడ భూప్రజయెడఁ
జనవిచ్చుట బుద్ధిగాదు జనపాలునకున్. ౧౨౩

క. నృపరాజ్యాంగము లందొక
విపరీతాంగంబ రాజ్యవిభవముఁ జెఱుచున్
నృపమంత్రులకును భేదము
చపలస్థితినొదవ సకలజగముం బొలియున్. ౧౨౪

క. కౌండీయము విన్నపములు
దండువ యర్థార్జనంబు తరుణులుభృత్యుల్
నుంకుచు నునికి యెలావుగ
నుండెడి భూవిభుఁడు ప్రజకు నుత్పాతములౌ. ౧౩౦

క. నుడివిన జీతంబెప్పుడుఁ
గడవక తాఁబెట్టు నృపుడుగా నొకచక్రిన్
గడువర్జించిన నైనను
విడువకు సద్భృత్యులెపుడు విడువకు కొలువన్. ౧౩౧

క. భూపతి విరక్తుఁడైనను
నాపత్కాలమున విడుచుటవినీతి యగున్
ఆపదపై కొను నయ్యెడ
నోపివిడువకుండు నాతఁడుత్తముఁ డరయన్. ౧౩౨

క. దవ్వులనెయుండి శాత్రవు
లెవ్వని తేజమున కులుకరెక్కాలము వాఁ
డివ్వసుధ తల్లి యొప్పెడి
జవ్వన మది సెలుచుకొని జయించుటగున్. ౧౩౩

గీ. శత్రుశోణితమున శాత్రవకామినీ
చారునయన బాష్పసలిలములను
నవనిఁ దడపఁ డేని యారాజు లావును
జీవనంబు వేఱ చెప్ప నేల. ౧౩౪

పద్యసూచిక

(చ) ప్రతిలోని యధిక పద్యములు

(గ) ప్రతి

సకలనీతి సమ్మతములోనివి.

శ్రీ

ప్రగడపువారికందములు

శ్రీ రమణీ కుచలిప్తసు
సౌరభఘనసారగంధసారవనీరా
సారఘనసారసారస
సారరజోవత్స వత్ససారవిదారీ

క. ఇమ్మహి విరసించుట కగుఁ
గిమ్మో ! నవఘుళించె నేవగించెను బలుమే
లమ్మాడెఁ దెగడె నెకస
క్కెమ్మాడెఁ దుఱంగలించెఁ గేడించెననన్. ౨

క. పేరొప్పను మరుభూమికి
ఘోరపురతనాలమెట్ట మొలకుబువియు నా
వారిజము [1]బాడిసము నిం
డారును గంకేళిపేరు లంబుజహస్తా. 3

శ్రీ

క. వెలుగవఁగఁ గంపకోటన
నిలఁ బ్రాచీనంబుపేరు లెన్నఁగఁ [2]బ్రావ్యా
చలిపందిర నీర్వెట్టుడు
వలిచప్పర మనఁగ నవ్యవనజదళాక్షా. 4

క. కవపరుగన గవ్యూతియు
గవిదిడ్డి యనంగఁ బటుకంబున కాఖ్యల్
బవిరి వేడెంబు చుట్టన
నివి వలయాభిఖ్యలయ్యె నిభరాడ్వరదా. 5

---

1. బాడిదము 2. ప్రపయా అని యుండదగును.

క. నెత్తంబు దరి యనంగాఁ
గొత్తళ[1]మన బురుజనంగ గురుజులనంగా
నిత్తతి నట్టాలకమగుఁ
జిత్తజశతకోటిరూప జితరిపుచాపా. 6

క. విడిదియనా నుపకారిక
కడపయు గుమ్మంబు గడప గమిసనఁగా నీ
నుడి దేహళీ సమాఖ్యలు
గడియనఁ జేర్గళంబు కమలదళాక్షా. 7

క. కోణిగన్ను మదనకై[2]నా
నొనరుం గోపానసికిని నుర్వీసలిఁ జూ
రసఁగ వలీకంబున కగుఁ
కనదున్మీలాంబుజాక్ష కౌస్తుభవక్షా. 8

క. చీఁకటిమ్రాననఁ గానుక
మ్రాఁకనఁ దాపించ మునకు మహిలో వెలయుఁ
దాకొ[3]ప్పు గోస్తనియనం
బోఁకలను గువాకనాఁగ భూసురవినుతా. 9

క. అందుగన సల్లకీతరు
వందును గుందములు మల్లియలు మొల్లలనన్
బిందంబు చాలు నాఁగను
బృందంబున శాఖ్యలయ్యెఁ బృథ్వీరమణా. 10

1. క్రొత్తడము 2. మదనచేతులని నిఘంటువుల గలదు. 3. దాక-ద్రాక్ష శబ్దభవము

క. గురుపోతు నాఁగ గవయము
రురుదుప్పి యనంగ గోఱియ రోహిషమనఁగా
మఱి యేదు ముంటికోలలము
చిఱుతపులి మృగాదనంబు (శ్రీ) నరసింహా. 11

క. దిట్టక ఱిపక్షి కాటుక
పిట్టముస్రపులుంగు మందపిచ్చుక యనఁగా
సిట్టొప్ప ఖంజరీటము
పిట్ట పులుఁ గనంగఁ బక్షి పేరు రమేశా. 12

క. భూరి కలవింక మగు బం
గారపుఁ బిచ్చుకయు గిజ్జిగాఁడు ననంగా
సారసము బెగ్గురనఁ గా
నీ రేజదళాయతాక్ష నిగమాధ్యేతా. 13

క. రాఁ బులుఁగు మల్లెజేగుఱు
నా బోరువ నాఁగఁ గంక నామంబులగున్
గూబనఁగా ఘూకంబగు
జాబిలిరాబోమడికంబుచాల్గలసామీ. 14

క. కొంగన బకంబగున్ సా
రంగంబన వానకోయిలయుఁ బేరిలలో
నం గాలకంఠకము గు
డ్లంగియుఁ గూకరనఁ బద్మదళేక్షణదతా. 15

క. గురుపోతు నాఁగ గవయము
రురుదుప్పి యనంగ గొఱియ రోహిషమనఁగా
మఱి యేదు ముంటికోలలము
చిఱుతపులి మృగాదనంబు (శ్రీ) నరసింహా. 11

క. దిట్టకఱిపక్షి కాటుక
పిట్టమ్ము పులుంగు మందపిచ్చుక యనఁగా
సిట్టాప్వం ఖంజరీటము
పిట్ట పులుఁ గనంగఁ బక్షి పేరు రమేశా. 12

క. భూరి కలవింక మగు బం
గారపుఁ బిచ్చుకయు గిజ్జిగాఁడు ననంగా
సారసము బెగ్గురనఁ గా
నీరేజదళాయతాక్ష నిగమాధ్యతా. 13

క. రాఁ బులుఁగు మల్లెజేగుఱు
నా బోరువ నాఁగఁ గంక నామంబులగు౯
గూబనఁగా ఘూకంబగు
జాబిలిరాబామడికంబుచాగ్గలసామీ. 14

క. కొంగన బకంబగున్ సా
రంగంబన వానకోయిలకుఁ జేరిలలో
నం గాలకంఠకము గు
డ్లంగియుఁ గూకురనఁ బద్మదళకనదక్షా. 15

సీ. పిన్నగ్రద్దయు బిందిపిట్టయు దోచిగాఁ
డనఁగ వాతాపివిహంగమునకు
గ్రుడ్డికొక్కెర పేరు కోయష్టికము గంప
పులుగునా కుంకుభ[1] మలరుచుండు
వర్తికయగు మీాలవల్లంకి[2] వెలిచెనాఁ
గారండవంబనఁ గన్నె లేడి
కూఁకటి మూఁగనా గోఱలుఁ గళింగంబు
నాడెలన శరారి నీడజంబు

పట్టు జీనువు లకుముకి టిట్టిభంబు
కొంసరు బిసకంఠికయు వెల్ల కొక్కెరనఁగ
మద్గు నీర్కాకి నీర్కోడి మల్లిపవంబు
రాజహంసాఖ్య సంస్తవ రాజహంస. 16

సీ. వెలయఁ గాపట్యంబు బేలుఁదనంబు నా
సంచు సంపద సాతు సంతగుంపు
మాంసహీనవు డొక్కమరుఁ గరంకమునాఁగ
గలిషంబు మాంసంబు గరువులనఁగ
గర్భచిహ్నంబులు గండరువన శిల్ప
కర్మంబు మణుగు భాగంబునడుగు
లన నంగసంధులు చను నుదిలవిచార
మల్లులు భుజములు చెల్లు కొడిమె

1. కుక్కుభము 2. మీానవల్లంకి.

లనఁగ నపరాధములు డాఁచియనఁగ నీడుఁ
డోలమన గోపనము గరమోదమనఁగ
నలుగులన భృంగములగు నివలి మరుతు
డంబుకరి వేల్ప పక్కిసిడంబు డాల్ప. 17

క. తీవె మెడనూలు కంటెన
గ్రై వేయకమా లలంతికయుఁ బతకంబు
న్నైవలమనఁ గాఁ గొలుసనఁ
గా వరప్రాలంబిపేరు కమలదళాక్షా. 18

క. నెరిసూడిగంబు ముంజే
ముఱి పోఁచీ పారిహార్యమనఁ జేయుం
గరమన బటువన నూర్మిక
ధరణిం బాసికము పారిహార్యంబు హరీ. 19

క. ధారుణిఁ గరికకమ్మనఁ
జేరు తులాకోటికొప్పుఁ బెండెంబనఁగా
యూరమన దండకడియము
నారదసన్నుతచరిత్ర నారదగాత్రా. 20

క. పేరొప్పు నందెయన మం
జీరంబనఁ గింకిణీలు చిఱుగంటలనం
బారదము గజ్జెయన నిం
పారంగా క్షుద్రఘంటి కాఖ్యరమేశా. 21

క. బరణి కరాటముఁ గ్రోవియుఁ
గరవటము కరండమునకుఁ గంకతి యనఁగా
నెరిదువ్వెన కొంగి వీవన
వరవ్యజనంబునకుఁ బేరు వారిరుహాక్షా. 22

క. ఒజ్జలి కొఱనాకర్మకం
బొజ్జలు కరచులవఁ బేరునాగి పూర్తులకున్
హజ్జయనఁ జరణమొప్పును
సజ్జికమన సుందరంబు సారసనేత్రా. 23

క. లాయంబు మందురాభిధ
గాయంబును గంటి గురియ గాతబెనకుపెక్
బాయనఁ బుండన వ్రణముగుఁ
కాయజశతకోటిభాసి కాయదకాయా. 24

క. పరచర పాత్రికగుఁ గొ
ప్పెరబొక్కెనఁ దణగమన్న బిస్త్రీయనఁగా
జరబాబ[1]నఁ గుతినీయన
ధరకౌశేయమున కాఖ్య ధవళాబ్జాక్షా. 25

1. జరబాజు

క. గుఱి నూటి యనఁగ లక్ష్యము
గఱియన[1] వాజంబు గోఱిక కాండంబనఁగా
సరిగనఁగా బలకయు ము
ద్గర మొప్పను గుదియనంగఁ గంజదళాక్షా. 26

క. వసికోల్యయు సెలకట్టెయు
నెసఁగును శల్యంబునకు సీలు నరియనా
పసగాంచుఁ గుంతమునకును
నసిపత్రియుఁ జూరకత్తి కంబుజనేత్రా. 27

క. పెను నినుపకట్ల గుదెయగుఁ
బనిదగు పరిఘంబు భిండివాలము సెలగో
లనఁగాఁ బొల్చును నేజా
యనఁ దోమరమునకుఁ జెల్లు నంబుజనేత్రా. 28

క. నెరి తులువ వాలనంగాఁ
గరవాలము పట్టిసంబు గజమనఁ బరఁగుం
బరుజుపిడి పుంఖ మొప్పను
క్షురియము పిడియము కటారి సూరినుతాంఘ్రీ. 29

1, బాణము కెక్కు

క. తెఱగు వజ్రా కారజమును
గరణియు జాఱ్పునదెఱంగుఁ గ్రొవడిబోప్వగ్
గరమొప్పు భంగి కాళ్యలు
మఱియు బిడిబిడియునంగ మహిఁ గ్రమముహారీ. 30

క. రబ్బసమనంగ గొలమగు[1]
జొబ్బిలుటయు నిర్గమంబు సోఁకిదిగ సిలల్
నుబ్బెనన గుబ్బటిలెనన
నిబ్బరమున నంటరంబు నీరజనేత్రా. 31

క. కణిక కలము పేనాయనఁ
గను దూళికయుందుఁ బేరు కంపంబనఁ గొం
కనవడఁడు వగాటిఁ జెలును
ఘనత ప్తసువర్ణ చేలకఠిరాట్ప్రాలా. 32

క. బమ్మిడి గొనె[2] ప్రమాన్ప డెనన
సిమ్మహి నిర్జీవమొందు బెసఁగును బేరుల్
కమ్మ పరమాన జాబగు
నుమ్మలికన ధుఃఖమగు మనోజనిభాంగా. 33

1. రబ్బసమనఁ గలకలమను ననియుండును. 2. బిమ్మిటిగొను

క. కరిమురి బంధనమున పే
రటిముత్తె పడుగుంట యొగ్గమనఁగాఁ జెల్లున్
గరములు నెత్తెలు నూఁదులు
వరజలచరబంధనములు వారిరుహాక్షా. 34

క. కనదాఖ్య లొప్పనవుటా
లెను బెంపెసలాడెఁ[1] దొంగలించెను దులకిం
చెనునాఁగను బోరామియు
నెనరనఁగాఁ బ్రియముపేరు నీరజనాభా. 35

క. ఈయెడ నర్మను పేరా
సయున వలపు రన బాతినీయనఁగ నిషా
రాయనఁ జెలువము పొలుచును
సోయగమన నవకమనగ సుందరముహరీ. 36

ఇందులో బాతినీ, ఇషారాశబ్దములు ప్రయోగ మహితములుగావు.

క. ఎలప్రాఁప లేఁత దప్పయుఁ
గలికియు లే కోడెనాఁగఁ గను నూతనముల్
జిలిబిలి చదురులు కందువ
లలరుఁ జమత్కార్యవాక్య లంబుజనేత్రా. 37

1. పింపిసలాను

క. జత బొసటయుఁ బరోసన
లతనాఁగ సహాయమునకు రాజిఁలు బేరుల్
సుతి తిత్తియుపాంగంబును
రతిపతిశతశతసహస్రరమ్యశరీరా. 38

క. కలపయును దుక్కియును నాఁ
గలి యేఁరవ హలము నకును గాంచును పేరుల్
ఫలుగన మచ్చన మరుతన
వెలయును లాంఛనము పేరు వేంకటరమణా. 39

క. తేజి రవా[2]లక్కత్తళమన
వాజికి నాఁ బేరు గడ్డవంకన నదియుం
జాజనగా శోభాఖ్య బి
డౌజసురానీకపాలుడవు జలజాక్షా. 40

క. నెల చంద్రు మాసమగుఁ దా
పలుఁ జీడీల్నాఁగ మెట్లు పడికట్లును నా
వెలయును సోపానాఖ్యలు
నిల నేకతమన్న గోప్య మింపారుహరీ. 41

---

1. గుఱుతులేక మఱక - కావలయును.
2. రవాలు – గవగాలు – అశ్వగతివిశేషము అని శబ్దరత్నాకరము – అశ్వము = సాంబ. నిఘం. పు. 71.

క. పూరించుటకగుఁ బేరు వె
లారిచె నిలిచెననా నలుఁ జిత్రం బిం
పారబ్బుర మక్కజమన
వారికి సీళులనఁ బొల్చు వారిజనయనా. 42

క. బోదెలుఁ గుదురులు గనిమలుఁ
బాదులనాఁ జేసు లాలవాలములెల్లన్
జాఁదుట రుద్దుట శోముల
నాఁదగు గర్షణము పేరు నలినదళాక్షా. 43

క. తోడిబోడసు నీరె జంపుల
కడియునఁగా దంతు కందుకంబున శాఖ్యల్
వెండజడ్డిగ మతితనఁ బే
రడరు గళంబునకుఁ బేసు లంబుజనాభా. 44

క. కోరడి కట్టయు సుద్దియు
సారువయున సేతువునకుఁ జనుఁ బెళ్లవనిన్
సౌరు వహి మంజులంబును
సారసదళనయన చారుసారసఘటనా. 45

క. పారకడచుట వాకట్టుట
వరముఁగ వాగ్బంధనమ్మునకుఁ బేరొప్పున్
బరవస మనఁగా స్థైర్యము
సరిపణి యనవెడదఁగొలుసు జలజదళాక్షా. 46

క. సాము గరిడీ ఖళూఁగికి
నామంబగు ఖురళికయుండు నసికినొ ఖం
డా మొహదా తరవారన
నౌమహి చషకంబు కప్పెరనఁగ మహేశా. 47

క. పలక కేడెంబు కేవడ
మలరును ఖేటంబు పేరు లఘుకోటమియుం
గలగుండునాఁగఁ గాతర
మలతాళు కరఘ్లు వీచి కలరు రమేశా. 48

క. బొమి కెముక యెమ్ము కీకస
మమరును జొబ్బిలె వెలార్చెనా నిర్గమము౯
దుముదారన దళిక ర్తయు
విమలగుణవికాస దివ్యవినుతరమేశా. 49

క. అలరనఁగను సూనంబౌ
నలరనఁగాఁ జేరనొప్పు నానందంబు౯
అలరనఁ గా లాలితమును
నలరుఁ బ్రకాశించెననుట కంబుజనేత్రా. 50

క. సారె శిలాలచక్రము
సారెయనఁగ నతు వొప్పు సారెకునిలలో
సారె విపంచీతంతువు
సారె ముహుర్ముహురటంట సారసనేత్రా. 51

క. కందనఁగ డింభకంబును
గందును వీక్షింతునను కర మొప్పఁ జావిా
కందనఁగా మాలిన్యము
కందనఁగాఁ గందుననుట కమలదళాక్షా. 52

క. కట్టనఁ గంటన గొప్పును
గట్టనఁగా బంధనంబు గాంచును జేరున్
గట్టనఁగా మునితాంతము
కట్టనఁగను గండికట్టు కమలదళాక్షా. 53

క. కమ్మయనాఁ గన్నికయగుఁ
గమ్మయనా సౌరభంబు గాంచును భువిలో
గమ్మయనాఁ బత్రికయగుఁ
గమ్మయనాఁ దాళశాఖ కంబుదళాక్షా. 54

క. కన్నులన లోచనంబులు
గన్నులు ధాన్యాన్నతిపకంబులు భువిలోఁ
గన్నులు పర్వంబులు దగుఁ
గన్నులు జంద్రకములొప్పుఁ గాయజజనకా.

క. కటిక యనఁగఁ గర్కశమును 55
గటికయనఁగ సాంద్రమునకు గాంచును బేరుల్
కటికయనఁగఁ బుళింకుడు
కటికయనఁగ సావిదల్ల కమలదళాక్షా. 56

క. పురియనఁగా బర్హంబును
బురియన సూత్రంబు పేరు భూవనస్థలిలో
సరియనగా హారంబును
సరియనఁగ సమానమునకు సారసనేత్రా. 57

క. దళమనఁగా నిబిడంబును
దళమనఁగా సేన పేరు దనరుచునుండున్
గలమనఁగాఁ దూలికయగుఁ
గలమనఁ గాఁ దరణమునకుఁ గంజదళాక్షా. 58

క. పాడి యనఁగాను బరాగము
బాడియనఁగాఁ రత్నమునకు బొల్పును బేరుల్
కడలియనా వారాశియుఁ
గడలియనఁగఁ గ్రామమునకు గంజదళాక్షా. 59

క. కడిమి యన విక్రమంబును
గడిమియనఁ గదంబమునకుఁ గాంచును బేరుల్
వడనానవ్రాప మొప్పను
వడనాగ నిదాఘమునకు వారిరుహాక్షా. 60

క. గోలయనఁగ ముగ్ధాంగన
గోలయనఁగ గలకలంబు కుంభినిలోవన్
రాలునన నిర్గతంబును
రాలనఁగా శిలలపేళ్లు రాజీవాక్షా. 61

క. వెన్నెల యనఁగాఁ జంద్రిక
వెన్నెలయన నతికిఁ బేరు వేడుకతోడన్
మన్ననఁగ జీవించుట
మన్నెయనఁగ బ్రభువు పేరు మన్మథజనకా. 62

క. సింగిణులనఁ జాపంబులు
సింగిణులనఁ గోశకములు చెలువలరంగా
సంగళ్లనంగ పండులు
సంగళ్లనఁగాను విపణు లంబుజనేత్రా. 63

క. బటువనఁగా వర్తులమును
బటువనఁగా నుంగరంబు భావింపంగాఁ
గటువనఁగా దుర్భిక్షము
కటువనఁగా శవధురంబు కాయజజనకా. 64

క. లగ్గనియనఁగను శుభమగు
లగ్గు బలాత్కారగభుక్తి లాలితమొప్పన్
బుగ్గలనఁగ బుద్బుదములు
బుగ్గలనంగాఁ గపోలములగు రమేశా. 65

క. కేరళ మనఁగా దేశము
కేరళమ[1]న నిందకొప్పు గీశసుతాంఘ్రీ
వారిజమనఁగాఁ గ్రవ్యము
కారిజమన[2] నీడజంబు గనులదళాక్షా. 66

క. దిద్దనఁగా దేశఁబును
దిద్దుటలంకారమునకుఁ దేజిలుఁబేరుల్
ముద్దుగ యనంగఁ బ్రియమును
ముద్దుగనం బాణసంజ్ఞ మురదైత్యహరా. 67

క. ససియనఁగా సస్యంబును
ససియనఁగా సుష్ఠు పేరుఁ జను భువిలోనం
బసియనఁగా గోధనమును
బసియన నాఖేటసంజ్ఞ పద్మదళాక్షా. 68

క. గంటనఁగా ఘంటికయగు
గంటన శరమూలమొప్పు ఘనతరలీలన్
దంటయనఁగ యుగ్మంబును
దంటయనఁగఁ బ్రౌఢుపేరు ధవళాబ్జాక్షా. 69

క. పాప యనఁగఁ బృథుకంబును
బాపయనఁగ భుజగమునకు భాసిలుపేరై
క్రేపనగా వత్సంబును
గ్రేపనఁగా శృంగమునకుఁ గీశసుతాంఘ్రీ. 70

---

1. కేరడము. 2. కేర్జము, కేర్షము.

క. ఒడ్డనఁగాఁ దీరంబగు
నొడ్డనఁగ సమాహ్వాయము[1]న కొప్పు రమేశా
గిడ్డి[2]యనఁ గ ఖర్వంబును
గిడ్డియనఁగ దేవగవియుఁ గీశనుతాంఘ్రీ 71

క. వెల్లియనఁ గ ధవళంబును
వెల్లియుఁ బ్రవహించుటొప్పు వేడ్కఁదలిర్పన్
వల్లెయనఁ గ వసనంబును
వల్లె సమీచీనమనెడు వాక్యంబు హరీ 72

క. వలపనఁగా మోహంబును
వలపనఁగా గంధమునకు వర్తిలు బేరుల్
వలతేఁ డన ధీవరుఁడు
వలతేఁడన మన్మథునకు వారిరుహాక్షా 73

క. రసదాడనఁ బుండ్రేక్షువు
రసదాడి యనంగ నొప్పు రంభావిధమున్
నిసువనఁ గా వంకురమును
నిసువ[3]నఁగా డింభకుండు నీరజనేత్రా 74

1. ద్యూతము 2. గడ్డ యగును 3. శిశువు.

క. నెత్తంబనఁగా ద్యూతము
నెత్తమ్ము ప్రదేశమునకు నెగడుం బేర్మై
హత్తియన వారణంబును
హత్తియనఁగ సక్తమయ్యె ననుట రమేశా 75

క. కైవారమనఁగ వినుతియుఁ
గైవారము వర్తులంబు గాంచును బేరుల్
దైవాఱు నన నితాంతము
దైవాఱుననన్ సమగ్రతయగు రమేశా 76

క. పొలసనఁగా మత్స్యంబును
బొలసనఁగాఁ గ్రవ్యమునకుఁ బొల్చును బేరుల్
వల[2]యనఁగా మోహంబును
వలయనఁగా జాలమునకు వారిరుహాక్షా 77

క. వాఁతయనఁగ రక్షాభిధ
వాత[1]యనఁగ వక్త్రమునకు వర్తిలుబేర్మై
బాతులనఁగ బక్షులకున్
బాతు బుధరక్షా సమాఖ్య పద్మదళాక్షా 78

---

1. వాయి - వాతులు - వక్త్రార్థమున వాతశబ్దము మృగ్యము.
2 శాంబనిఘంటువు ప 22 అన్యదేశ్యమని యాంధ్రవివరణము.

క. కాననఁగా విపినంబును
గానన వీక్షించుచనుట కాంచను బేరుల్
కోనయనఁగ విపినంబునఁ
గోనన గోబృందమునకుఁ గొఱలు రమేశా 79

క. ఏడ్తెఱయు సాంపరాయము
నేడ్తెఱయు నితాంతమునకు నిలఁ బేరొప్పున్
దోడ్తోన సంప్రతియగుఁ
దోడ్తోనఁ బూర్వమునకుఁ దొడరు రమేశా 80

క. సారువ యనఁ గేదారము
సారువయన సేతువునకుఁ జనుఁ బేరవనిన్
బూరుగ యన శాల్మలియును
బూరుగ[1] యనఁ గాహళంబు భూసురవినుతా 81

1. శాంబనిఘంటువు ప 90 కాహళి కొకచెట్టు కలదు బూరుగయన - అని చెప్పుచున్నది. కాని కాహళమను యర్థమున బూరగ యనియే కలదు. లక్ష్మీనారాయణీయమున బూరుగయన బూరయని యర్థమీయఁబడినది.